# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 09, ఫిబ్రవరి 2026 16 పేజీలు





## మద్యం మస్తు మస్తు

- నేడు సాయంత్రం వరకు ప్రచారం ముగింపు
- పరాకాష్టకు చేరుకున్న ఎన్నికల ప్రచారం
- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపిలు
- పోలింగ్‌కు ఒక రోజు ముందు డబ్బుతో ప్రలోబాలకు ఎర
- మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్దం చేసిన అధికారులు



2 లో..

# పుర పోరుకు.. సన్నద్ధం

**ఎన్నికలకు పటిష్ట భద్రత : సీపీ గౌస్ ఆలం**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో, కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అత్యంత పకడ్బందీగా అమలు చేస్తున్నామని జిల్లా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు జమ్మికుంట, హుజురాబాద్, చొప్పదండి మున్సిపాలిటీల్లో ఎన్నికలు సజావుగా సాగేందుకు పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనల అమలు కోసం జిల్లా వ్యాప్తంగా 4 స్టాటిక్ సర్వేలెన్స్ టీములు , 4 ఫ్లైయింగ్ స్క్వాడ్ టీములు నిరంతరం పని చేస్తున్నాయని సీపీ తెలిపారు.

ముందస్తు చర్యలు: గత ఎన్నికల నేరస్థులు మరియు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే సంఘ విద్రోహ వ్యక్తులను గుర్తించి వారిని ఇప్పటికే బైండ్ ఓవర్ చేస్తున్నట్లు సీపీ తెలిపారు. జిల్లాలో వ్యక్తిగత లైసెన్స్డ్ ఆయుధాలు కలిగిన వారు తక్షణమే వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్లలో డిపాజిట్ చేయాలని ఆదేశించి, వందశాతం డిపాజిట్ అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు సీపీ తెలిపారు.

క్లస్టర్ల విభజన: కరీంనగర్ కార్పొరేషన్‌లోని 66 వార్డులను



2 లో..

# బీజేపీని అఖండ మెజారిటీతో గెలిపించాలి

**కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: కార్పోరేషన్ ఎన్నికల పోటీల్లో నిలబడిన పార్టీ అభ్యర్థులకు అండగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్వహించిన విజయ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఆదివారం కరీంనగర్ లో నిర్వహించిన సంకల్ప యాత్ర సందర్భంగా నగరం మొత్తం కాషాయ జెండా రెపరెపలతో, భారత్ మాతాకి జై అనే



నినాదాలతో దద్దరిల్లింది. ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



2 లో..

# నాడు మోసాల పాలన... నేడు ప్రజా పాలన

- కాంగ్రెస్ పాలనలో వేములవాడకు మహర్దశ
- అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట్లో వెలుగులు
- మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర రావు

వేములవాడ, ప్రభాతవార్త: గత పదేళ్ల బిఆర్ఎస్ పాలన అంతా అబద్ధాలు, మోసాల మయమని, కానీ నేడు కాంగ్రెస్ హయాంలో సాక్షాత్తు ప్రజా పాలన– అభివృద్ధి జాతర కొనసాగుతుందని మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

2 లో..



# హామీల వర్షం..

**గెలుపు గుమ్మం వద్ద 'పతంగి రవి' దూకుడు**

**52 డివిజన్‌లో కింగ్‌మేకర్‌గా అవతరిస్తున్న సేవా రాజకీయ నేత గడ్డం రవీందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త 52వ డివిజన్ రాజకీయాల్లో ఈసారి సాంప్రదాయ పార్టీ లెక్కలే తలకిందులయ్యేలా పరిస్థితులు మారుతున్నాయి. సేవా రాజకీయానికి కొత్త అర్థం

## పుర పోరుకు సర్వం సన్నద్ధం

### మొదటి పేజీ తరువాయి..

వివిధ క్లస్టర్లుగా విభజించామని, ఏదైనా సమస్య తలెత్తితే నిమిషాల్లో స్పందించేలా మల్టిపుల్ పెట్రోలింగ్ పార్టీలను రంగంలోకి దించినట్లు వెల్లడించారు. బందో బస్తు ప్రణాళికలో భాగంగా ప్రతి రెండు రూట్లకు ఒక ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారిని, ప్రతి నాలుగు రూట్లకు ఒక ఏసీపీ స్థాయి అధికారిని పర్యవేక్షకులుగా నియమించినట్లు తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో 25 శాతం కేంద్రాలను సున్నితమైనవి గా గుర్తించామని, అక్కడ వెబ్ కాస్టింగ్ , సీసీ కెమెరాల ద్వారా నిరంతరం నిఘా ఉంటుందని పేర్కొన్నారు. ఓటర్లు , ప్రజలకు ఎన్నికల నియమ నిబంధనలపై పోలీసు శాఖ తరపున ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సీపీ తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు, రాజకీయ పార్టీలు పోలీసులకు సహకరించాలని సీపీ గౌష్ ఆలం కోరారు.

## బీజేపీని అఖండ మెజారిటీతో గెలిపించాలి

### మొదటి పేజీ తరువాయి..

మాట్లాడుతూ సంచలన వాఖ్యలు చేశారు.కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ పార్టీనీ అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నగరంలో కాషాయ కబడ్డీ మొదలయ్యిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కరీంనగర్ కు రాకుండా చొప్పదండికి వెళ్లారని ఎద్దేవా చేశారు. ధర్మం కోసం ప్రతీ ఒక్కరూ నడుం కట్టాలని, ప్రతీ ఒక్కరికీ రక్షణ కవచంగా నేనుంటా అంటూ చెప్పారు. అభివృద్ధి, నిధుల కోసం సమాజం సంఘటితం కావలసిన సమయం వచ్చిందని సూచించారు. కాషాయ దళాన్ని ఓడించేందుకు ఎంఐఎం పార్టీని ముందు పెట్టుకొని నీచ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు నిర్లక్ష్యం చేస్తే కరీంనగర్ సర్వ నాశనం అవుతుందని,యువత బయటకు రావాలని పిలుపునిచ్చారు. సమయం వచ్చిందనీ ,బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వండని కోరారు. అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వండి, నిధులు తెచ్చే అవకాశం ఇవ్వండి అంటూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెస్,ఎంఐఎం రహస్య సమావేశం:కాంగ్రెస్,ఎంఐఎం పార్టీల మధ్య రహస్య సమావేశం జరిగినట్టు విశ్వసనీయ సమాచారం ఉందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అనటంతో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది. 100 కోట్ల రూపాయల ఒప్పందం జరిగిందని, ప్రజలందరూ స్వచ్ఛందంగా, పార్టీల జెండాలు పక్కన పెట్టి బీజేపీ పార్టీకి మద్దతు తెలిపాలని కోరారు. కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలకు బుద్ధి చెప్పండనీ ప్రజలకు పిలుపునిచ్చారు.బిజేపీకి ఇల్లు, కుటుంబం ముఖ్యం కాదనీ, దేశం, ధర్మం మాత్రమే ముఖ్యమన్నారు. రెండ్రోజులు బీజేపీకి సమయమివ్వాలని, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలకు ఒక్క సీటు కూడా రానీయకుండా చిత్తు చేయండనీ కోరారు. కదలివచ్చిన కాషాయ దళాలు: విజయ సంకల్ప యాత్ర పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలతో నగరం మొత్తం కాషాయమయం అయ్యింది. ముఖ్యంగా అధిక సంఖ్యలో మహిళలు పగిడీలతో యాత్రలో ముందు నడవగా, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యకర్తలు, పోలీసులు తీసుకున్న ముందు జాగ్రత్త చర్యలతో కార్యక్రమం ఆసాంతం ప్రశాంతంగా ముగిసింది.¬ ంవెన్యూ గార్డెన్ నుండి టవర్ సర్కిల్ వరకు నిర్వహించిర్యాలీలో వేలాది మంది మహిళలు,పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే బిల్లులు పెంచుతారు

**ముస్సిపాలిటీని బిజెపికి అప్పగించండి**
**అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా**
**ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ పార్టీ**
**బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యం**
**కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**



చొప్పదండి, ప్రభాతవార్త :

పురపాలక సంఘం ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఇంటి బిల్లులు నల్ల బిల్లులు విద్యుత్ బిల్లులు పెంచుతారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు .ఈ మేరకుమున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం లో భాగంగా చొప్పదండి పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిధి గా హాజరు అయ్యి , మాట్లాడారు. చొప్పదండి మున్సిపాలిటీ ను బీజేపీ కి అప్పగిస్తే కేంద్రం నిధులతో స్మార్ట్ చొప్పదండి గా మారుస్తానని హామీ ఇచ్చారు. కేంద్రం నుంచి మోడీతో మాట్లాడి నేరుగా చొప్పదండి అభివృద్ధికి నిధులను తీసుకొని వస్తానని అన్నారు తనను మోడీ స్వయంగా పంపించారని పేర్కొన్నారు కేంద్రం నిధులతో చొప్పదండి పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గుణవంతులని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ధనవంతులని అన్నారు గుణవంతులకు ఓటు వేసి గెలిపించుకుంటే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు మున్సిపల్ చైర్ పర్సన్ ను ప్రజలు కట్టబెట్టాలని అభివృద్ధి ఏంటో చూపిస్తానని తెలిపారు.పదేళ్లు అధికారం లో ఉన్న బి ఆర్ఎస్ ప్రభుత్వం ఏమి అబివృద్ధి చేయలేదని , అలాగే 2 ఏళ్లుగా అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అబివృద్ధి దూరంగా ఉందని అన్నారు మహిళలకు 2500 ఇవ్వడంలేదని కళ్యాణ లక్ష్మి ్మ కింద తులం బంగారం ఇవ్వడం లేదని మహిళలకు స్కూటీలు ఇస్తామని అవి కూడా ఇవ్వడం లేదని అన్నారు, బిజెపినీ గెలిపిస్తే తగురుమామిడి ప్రజలకు ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జిని స్థానంలో నూతన బ్రిడ్జి నీ తనే స్వయంగా తన నిధులతో నిర్మిస్తానని, అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లను డ్రైనేజీలను పూర్తిచేస్తామని , మినీ ట్యాంక్ బండ్, ప్రభుత్వ స్థలం లో క్రిడబివృద్ధికి స్టేడియం నిర్మిస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమం లో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీ ్మనారాయణ, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్, మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జ్ సురభి నవీన్ రావు మాజీ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండేటి వెంకటరమణ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ సీనియర్ నాయకులు కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, గొల్ల గట్టయ్య, తోట కోటేష్,బిజెపి పార్టీ అభ్యర్థులు పెంచికుల రమాదేవి , చేపూరి హేమ, చిల్ల అర్చన,వడ్లూరి సుధాకర్,పెద్దెలి గీతాంజలి, సార్ల కనకయ్య, గుండేటి అనుదీపిక, రాజన్నల రాజు, దుంప వెంకటేష్, గుర్రం చంద్ర శేఖర్ రెడ్డి,అనుకరి సాయి కృష్ణ , బత్తిని కవిత, జిట్టా మంగ, సంగ లహరిక కార్యకర్తలు నరేష్, కుమార్, శ్రీనివాస్, శివ, కళ్యాణ్ ,రామకృష్ణ ,మల్లేష్, సమర్ ,మహేష్ వేణు వార్డ్ కి చెందిన వ ఇన్చార్జులు పాల్గొన్నారు.

## మద్యం మస్తు మస్తు....

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త ః

మున్సిపల్ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో మందు... విందులు ఊపందుకున్నాయి. ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రెండు మున్సిపాలిటిల్లో మద్యం విక్రయాలు అనూహ్యంగా పెరిగాయి. ఎన్నికల షెడ్యూల్ రాగానే మెల్లమెల్లగా మొదలైన అమ్మకాలు పుంజుకున్నాయి. చాల మంది అభ్యర్థులు లక్షలాది రూపాయలు వెచ్చించి వారికి నమ్మకైన వ్యక్తుల వద్ద మద్యం నిలువ చేశారు. గెలుపు కోసం శతవిధాలుగా ప్రయత్నిస్తున్న రాజకీయ నాయకులు ఓటర్లకు మద్యం ఎరగా వేస్తున్నారు. గత ఏడాదితో పోలిస్తే భారీగా మద్యం విక్రయాలు పెరిగాయని పెర్కోంటున్నారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో అభ్యర్థులు పోటాను పోటిగా మందు, విందులు ఏర్పాటు చేస్తున్నారు. కొందరు కులాల వారిగా యువకులు, పెద్దలకు వేర్వేరుగా మద్యం పంపిణీ చేస్తున్నారు. సిరిసిల్ల, వేములవాడలో రాజకీయ నేతలు వివిధ రీతుల్లో ఓటర్లను ప్రబావితం చేస్తున్నారు. ప్రధానంగా ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులు డబ్బు..మద్యం..ప్రలోభాలు ...వీటిని అసరాగా చేసుకుని కౌన్సిలర్ కుర్చీ ఎక్కేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ సారి ఎన్నికల్లో చాలా మంది నాయకులు డబ్బును విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారు. పార్టీల తరపును కూడ ప్రతి అభ్యర్థికి లక్షలాది రూపాయలు పార్టీ ఫండ్ కింద అందిస్తున్నారు. ఒక్కో ప్రదాన పార్టీ అభ్యర్థి ఖర్చు చూస్తే లక్షల రూపాయలు ఉంటుంది. వార్డుల్లో ప్రచారం చేయడానికి ఉదయం నుంచి సాయంత్రం వరకు 300 రూపాయలు ఇచ్చి వెంట తిప్పుకుంటున్నారు. అలాగే ఓటర్లను వాగ్దానాల తో ప్రలోభ పెడుతూ వార్డుల్లో సమస్యలు అన్ని పరిష్కొస్తాం కుల సంఘాలకు డబ్బులు ఇస్తామంటూ హామీల వర్షం కురిపిస్తున్నారు. సోమవారం సాయంత్రం ఐదు గంటల వరకు మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగియనుంది. అభ్యర్థులు పాదయాత్రలు, ర్యాలీలు, మైకులు బంద్ కానున్నాయి.

**– జిల్లాలో ఎన్నికలకు సర్వం సిద్దం**

జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్దం చేశారు. ఎన్నికలకు సంబందించి అధికారులు, సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తి చేశారు. రెండు మున్సిపాలిటిల్లో స్టాటిక్ సర్వేలెన్స్ టీం చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. రెండు మున్సిపాలిటిల్లో 67 వార్డులు, లక్ష 22 వేలకు పైగా ఓటర్లు ఉన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో మొత్తం 39 వార్డులుండగా వేములవాడ మున్సిపల్ పరిధిలో 28 వార్డులున్నాయి. మొత్తం కలిపి 67 వార్డులున్నాయి. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 117, వేములవాడలో 58 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రెండు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 283 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. సిరిసిల్లలో 170 మంది అభ్యర్థులు, వేములవాడలో 113 మంది బరిలో ఉన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39,942 మంది పురుషులు, 42,011 మంది మహిళ ఓటర్లు, 06 ఇతర ఓట్లు ఉండగా మొత్తం ఓటర్లు 81,959 మంది ఉన్నారు. అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలో 19,580 మంది పురుషులు, 21,279 మంది మహిళ ఓటర్లుండగా 18 ఇతరులు ఉన్నారు. మొత్తం ఓటర్లు 40,877 మంది ఉన్నారు. సిరిసిల్ల పరిధిలో రిటర్నింగ్ అధికారులు 15, వేములవాడలో 12 మంది అధికారులు మొత్తం 27 మంది కాగా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సిరిసిల్లలో 15, వేములవాడలో 12 మొత్తం 27 మందిని నియమించారు. సిరిసిల్ల, వేములవాడ కలిపి జోనల్ ఆఫీసర్స్ 21, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు 4, స్టాటిక్ సర్వేలెన్స్ టీంలు 12 ఏర్పాటు చేశారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులు, 140, వేములవాడలో 70 మందిని నియమించారు. రెండు మున్సిపాలిటిలలో కలిపి ఏపీఓలు మొత్తం 210 మందిని నియమించారు. ఓపిఓలు మొత్తం 630 మందిని నియమించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు. సిరిసిల్లలో పోలీస్ అధికారులు, సిబ్బంది కలిపి 400, వేములవాడలో 300 మొత్తం 700 మందిని నియమించారు. ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం ముగియనుండడంతో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు తమ ప్రచారాన్ని పరాకాష్టకు చేర్చాయి. రెండు మున్సిపాలిటిల్లో ఎలాగైన గెలవాలన్న లక్ష్యంగా రాజకీయ పార్టీల నేతలు తమ విశ్వరూపాన్ని ప్రదర్శిస్తున్నారు. ఏదీ వదలకుండ అన్ని మార్గాలను అన్వేషిస్తూ ముందుకొస్తున్నారు.

## నాడు మోసాల పాలన... నేడు ప్రజా పాలన

### మొదటి పేజీ తరువాయి..

వేములవాడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కాంగ్రెస అభ్యర్థుల విజయానికి మద్ధతుగా మంత్రులు విపక్షాలపై నిప్పులు చెరిగారు. పట్టణంలోని 8, 9, 10, 22, 23 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా నిర్వహించిన భారీ ప్రచార సభల్లో బిఆర్ఎస్ పదేళ్ల వైఫల్యాలను తూర్పారబట్టారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలను నిలువునా మోసం చేశారని, కనీసం అర్హులైన పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో గత ప్రభుత్వం ఉండేదని మండిపడ్డారు.దానికి భిన్నంగా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వేములవాడలో నిజమైన ప్రజా పాలన మొదలైందని, ఏడాది కాలంలోనే వేలాది మందికకి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అందించామని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ వంటి పథకాలతో ప్రతి ఇంట్లో అభివృద్ధి జాతర కనిపిస్తోందని, రాజన్న ఆలయాన్ని విస్మరించిన కెసిఆర్‌కు ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రసంగిస్తూ, బిఆర్ఎస్ ప్రభుత్వం చేనేత కార్మికులను అప్పుల ఊబిలోకి నెట్టింది, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రూ.1100 కోట్లు కేటాయించి నేతన్నల రుణాలు మాఫీ చేసి అండగా నిలిచిందని తెలిపారు.

## హామీల వర్షం..

### మొదటి పేజీ తరువాయి..

చెబుతూ గడ్డం రవీందర్ అలియాస్ పతంగి రవి ప్రజల్లోకి దూసుకెళ్తున్నాడు. మాటలకే పరిమితం కాకుండా, స్పష్టమైన హామీలతో ఓటర్లను ఆకట్టుకుంటూ గెలుపు ముంగిట నిలిచిన నాయకుడిగా ప్రచారంలో హాట్ టాపిక్‌గా మారాడు.

**ఓటర్ల నాడిని పట్టిన హామీలు**

ఈ ఎన్నికల్లో పతంగి రవి ప్రకటించిన హామీలు కేవలం రాజకీయ స్టంట్లు కాదు.. డివిజన్‌లోని ప్రతి వర్గాన్ని టార్గెట్ చేసిన వ్యూహాత్మక అడుగులు.1. నిరుపేద కుటుంబాల్లో అమ్మాయిల పెళ్లికి రూ.51,000 ఆర్థిక సహాయం2. మెరిట్ ఉన్న పేద విద్యార్థులకు రూ.21,000 విద్యా సహాయం3. వృద్ధులకు నెలకు రూ.500 పెన్షన్4. 52 డివిజన్ భద్రతకు సీసీ కెమెరాల ప్రణాళి5. గణేష్ మండపాలకు 3 ఫీట్ల నుంచి 15 ఫీట్ల విగ్రహాలు ఉచితంగా (5 ఏళ్లు)6. దుర్గామాత మండపాలకు ఉచితంగా దుర్గాదేవి విగ్రహాలుఈ హామీలతో మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, భక్త సమాజం - అన్నీ వర్గాల ఓట్లను ఒకేసారి ఆకర్షించే వ్యూహం స్పష్టంగా కనిపిస్తోంది.


**ప్రధాన పార్టీల లెక్కలు తారుమారు**

ఇప్పటివరకు ప్రధాన పార్టీల మధ్యే పోటీ ఉంటుందన్న అంచనాలకు భిన్నంగా, ఈసారి పతంగి రవి ఎంట్రీతో సమీకరణాలు మారుతున్నాయి.డివిజన్‌లోని కాలనీలు, బస్తీలు, గణేష్ మండపాలు, యువత గుంపుల్లో “ఈసారి కొత్త నాయకత్వానికి ఛాన్స్ ఇవ్వాలన్న” చర్చ జోరుగా నడుస్తోంది. రాజకీయ వర్గాల్లో అయితే,52వ డివిజన్‌లో ఈసారి పతంగి రవి కింగ్‌మేకర్ కాదు.. గెలిచే గుర్రం” అన్న మాటలు వినిపిస్తున్నాయి.భక్తి కార్డుతో మండపాల మధ్య సన్నిహిత సంబంధాలు పెంచుకుంటూ,భద్రత పేరుతో సీసీ కెమెరాల ప్రతిపాదనతో మహిళలు, వృద్ధుల్లో నమ్మకం పెంచుతూ,విద్యా సహాయంతో యువతకు భవిష్యత్ ఆశ చూపిస్తూ -మూడు కోణాల్లో ఓటర్ మనసును టార్గెట్ చేయడమే పతంగి రవి వ్యూహం.ఇది కేవలం ఎన్నికల స్ట్రాటజీ కాదు.. సేవా రాజకీయాలపై ప్రజల్లో ఉన్న అసంతృప్తికి ప్రతిబింబంగా ఎదిగిన ప్రత్యామ్నాయ నాయకత్వంగా విశ్లేషకులు చెబుతున్నారు.గెలుపు ముంగిటేనా? లేక రాజకీయ షాక్ ఇవ్వబోతున్నాడా?ఇప్పటికే డివిజన్ అంతటా ప్రచారంలో దూసుకుపోతున్న పతంగి రవిపై ప్రధాన పార్టీలకు చెందిన నేతలు కూడా లోలోపల టెన్షన్‌లో ఉన్నారన్నది బహిరంగ రహస్యమే.హామీల వర్షంతో పాటు ప్రజలతో నేరుగా మమేకమవుతున్న తీరు..

## జగిత్యాల మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

**రాష్ట్ర సంక్షేమ శామంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త



జగిత్యాల మున్సిపాలిటికల్ కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు జగిత్యాల ఎన్నికల ప్రచారంలో మంత్రి అడ్లూరి లక్ష్మ్మణ్ కుమార్ పలు వార్డులో ప్రచార నిర్వహించారు.జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి ఎన్నికల ప్రచారంలో మంత్రి లక్ష్మ్మణ్ కుమార్.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేదల సంక్షేమ లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.జగిత్యాల మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి..రానున్న మూడేళ్లలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి జగిత్యాల అభివృద్ధి చేస్తా..జడ్చర్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ జై చాలా నియోజకవర్గంలో పాటు పట్టణ అభివృద్ధికై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక నిధులు అందజేశారని అందులో భాగంగానే జగిత్యాలలో రోడ్లు డ్రైనేజీలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పేర్కొన్నారు.

# పనిచేసే కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించండి

## -వార్డులలో సేవకుడిగా పని చేయాలి

## -మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పనిచేసే కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల పట్టణంలోని 36, 37 ,25 ,28 ,10, 11, , 2 వ వార్డు స్వతంత్ర అభ్యర్థి జుంబర్తి అరుణ విజయ్ కచ్చు రవళి విజయ్ సామల రాజశేఖర్ బైర్నేని గోపి తిరుపతి సిరాజ్ దయల చంద్రకళ శంకర్ మద్దతుగా మాజీమంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.మీ ఇంటి ఆడబిడ్డగా ఆదరించి,గెలిపించండి..కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చదువుకున్న అరుణకు అండగా నిల్చి, గాజుల గుర్తుకు ఓటు వేయండి..కారు గుర్తు అని చెప్పుకునే ఎమ్మెల్యే రేపు ఆ పార్టీకి వెళ్లిపోతాడు..నలభై ఏళ్ల నుండి ఓడినా, గెలిచిన ప్రజల మధ్యనే ఉన్నా..కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను కాదని కారు గుర్తు అభ్యర్థికి చేతి గుర్తు టికెట్ ఇవ్వడం న్యాయమేనా..జెండా మోసిన కార్యకర్తల నోటికాడి బుక్క ఎత్తుకుపోయిండు.అభివృద్ధి అంటే క్వింటికి కన్నం వేయడమా...ఆస్పత్రి, హాస్టల్ కట్టింది నేను.గంగపుత్రులకు చెరువుల పై హక్కులు ఇప్పించిన..గంగపుత్రులకు చేపల మార్కెట్ ఏర్పాటు చేయించి గంగపుత్రులకు అండగా నిలబడిన.ఎమ్మెల్యే సంజయ్ ఏం చేసిండో చెప్పాలి..పదేళ్లు బీ ఆర్ ఎస్ కు వ్యతిరేకముగా ఒంటరిగా పోరాటం చేసిన.2014 లో ఒక్కడిని గెలిస్తే బోర్నపల్లి వంతెన కు 70 కోట్లు మంజూరు చేయించిన.బీ సి ల హక్కుల కోసం పోరాటం చేస్తుంది జీవన్ రెడ్డి..బీసిల హక్కులు కాలరాసిన ఎమ్మెల్యేకు బీసీ ల ను ఓటు అడిగే నైతిక





హక్కు లేదు..నోట్ల కట్టలు పంచితే ఇస్తే తీసుకోండి... ఓటు మాత్రం గాజుల గుర్తుకు ఓటు వేయండి..వలసవాదులు తరిమి కొట్టండి అని పిలుపు ఇచ్చారు.యావత్ సమాజమే నా కుటుంబం..నన్నుకున్నోళ్లకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోవాలా.. అండగా నిలవాల్సిన బాధ్యత నాపై లేదా అన్నారు మిమ్మలను నమ్ముకున్న.. నేను బలపర్చిన వారికి ఓటు వేసి గెలిపించండి..అని జీవన్ రెడ్డి అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# చదరంగంలో ముత్తారం ఆదర్శ పాఠశాల విద్యార్థిని అద్భుత విజయం

## -రాష్ట్ర స్థాయికి చిప్ప విఘ్నస

ముత్తారం, ప్రభాతవార్త:



అపారమైన మేధస్సు, పదునైన ఎత్తుగడలతో పెద్దపల్లి జిల్లా స్థాయి చెస్ పోటీల్లో ముత్తారం మండల తెలంగాణ ఆదర్శ పాఠశాల విద్యార్థిని చిప్ప విఘ్నస అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఆదివారం పెద్దపల్లిలోని అమర్ నగర్‌లో గల గాయత్రి కాన్వెంట్ స్కూల్‌లో నిర్వహించిన పెద్దపల్లి జిల్లా సీఎం కప్ పోటీల్లో భాగంగా జరిగిన జిల్లా స్థాయి చెస్ పోటీల్లో ఆదర్శ పాఠశాల 8వ తరగతి చదువుతున్న విఘ్నస తనదైన ప్రత్యేక శైలిలో రాణించి ద్వితీయ బహుమతిని సొంతం చేసుకుంది. జిల్లా వ్యాప్తంగా వచ్చిన క్రీడాకారుల మధ్య మంచి పోటీ తత్వాన్ని కనబరిచిన విఘ్నస, తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించింది. జిల్లా స్థాయిలో రాణించి పాఠశాల కీర్తిని చాటిన విఘ్నసను తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్, పీడీ సావనపల్లి స్వప్న మనస్ఫూర్తిగా అభినందిస్తూ రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఇదే జోరును కొనసాగించాలన్నారు.

# మంథని మున్సిపల్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతా

## మంత్రి శ్రీధర్ బాబు

**మంథని రూరల్ ప్రభాతవార్త:** మంథని మున్సిపాలిటీని రాష్ట్రంలో ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతా అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.అదివారం మంథని పట్టణంలో మున్సిపల్ లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వచ్చిన వెంటనే పట్టణ అభివృద్ధికి చాలా నిధులను కేటాయించి అభివృద్ధి పనులను నడుస్తున్నాయన్నారు. రానున్న రోజులలో మరింత అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించుకొని మంథని పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.



# 5వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయం

## ముస్కుల సహేందర్ రెడ్డినీ అక్కున చేర్చుకున్న ప్రజలు

మంథని ప్రభాతవార్త:

మంథని పట్టణంలోని 5వ వార్డు లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయం గా వార్డు ప్రజలు భావిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి స్థానికుడు కాదని కొంత మంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని సహేందర్ రెడ్డి కుటుంబం ఈ ప్రాంత ప్రజలకు సంబంధాలు ఉన్నాయని సహేందర్ రెడ్డి తమ ఇంటి మనిషిగా భావిస్తున్నామని వార్డు ప్రజలు బహిరంగంగా చెబుతున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 5వ వార్డులో ఆయన అదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డ్ పరిధిలోని మహిళలకు ఉపాధి కల్పించే విధంగా తాము ప్రణాళికలను తయారు చేసుకున్నామని రానున్న రోజుల్లో వాటిని అమలు చేసే విధంగా మంత్రి శ్రీధర్ బాబు ద్వారా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా 5వ వార్డు పరిధిలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కి అండగా నిలుస్తున్నారు. వార్డు పరిధిలోని మహిళలు, రైతులు, ఓటర్లు స్వచ్ఛందంగా తరలివచ్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సహేందర్ రెడ్డి కోసం ప్రచారం నిర్వహించడం విశేషం. రైతు కుటుంబం నుండి వచ్చిన సహేందర్ రెడ్డికి వార్డు పరిధిలోని రైతులు కాంగ్రెస్ పార్టీ కోసం సహేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారంలో భాగస్వాములు అవుతున్నారు. అదేవిధంగా సహేందర్ రెడ్డి సోదరుడు కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్ రెడ్డి ఈ ప్రాంత రైతులతో మంచి సంబంధాలు ఉండటం తో రైతులు సైతం సహేందర్ రెడ్డి గెలుపు కోసం వారే స్వచ్ఛందంగా ప్రచార బాధ్యతలను భుజాల మీద వేసుకొని నిర్వహించడం విశేషం. ఐదవ వార్డ్ లో కాంగ్రెస్ అభ్యర్థిగా మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో పోటీ చేస్తున్న సహేందర్ రెడ్డి చదువుకున్న వ్యక్తి, న్యాయవాది కావటం ఈ ప్రాంత ప్రజల కు ఎంతో ఉపయోగకరంగా మారనున్నదని ప్రజలు భావిస్తున్నారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి విజయం నామ మాత్రమే అని వార్డు ప్రజలు అంటున్నారు. మంత్రి శ్రీధర్ బాబుకు అత్యంత సన్నిహితులుగా ఉన్న సహేందర్ రెడ్డిని గెలిపించు కుంటే తమ ప్రాంతం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని వార్డు ప్రజలు భావిస్తున్నారు. ప్రచారంలో ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ రమ సురేష్ రెడ్డి తో పాటు మాజీ కౌన్సిలర్ నక్క నాగేంద్ర శంకర్, అంబటి సత్యనారాయణ మాదేశి పద్మ , మోహన్ యాదవ్, జానీ ,నాగవెల్లి మహేష్, ఉప్పలపాటి జానీ ,కామని రమేష్, అంబటి సాయి కిరణ్, మిట్టపల్లి కిషోర్, దూడపాక రాజశేఖర్, మంథని సమ్మయ్య, గోరంట్ల సుధాకర్ పెరుకల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## గుండెపోటుతో రైతు మృతి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

గుండెపోటుతో ఓ రైతు మృతి చెందిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొలనూరు గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. కొలనూరు గ్రామానికి చెందిన తుమ్మల స్వామి (36) స్థానికంగా వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో శనివారం తన పొలం వద్ద వ్యవసాయ పనులు చేసుకొని సాయంత్రం ఇంటికి వచ్చి నిద్రపోయాడు.మృతుని భార్య పావని నిద్రలేపిన ఎంతకు లేవకపోవడంతో నిద్రలోనే మృతి చెందాడు.మృతునికి భార్య పావని, కూతురు శ్రేష్ఠ ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ అరవింద్ రావు,గ్రామస్తులు కోరారు.

## ఆర్టీసీ బస్సులో నిరక్షం

చిగురుమామిడి, ప్రభాత వార్త :

హుస్నాబాద్ ఆర్టీసీ డిపో నుండి సుందరగిరి గ్రామం మీదుగా హుజురాబాద్ వెళ్లే టీఎస్02 యూ సి,6253 నెంబర్ గల ఆర్టీసీ బస్సులో ప్రయాణికులు దిగే మెట్ల మీద సపోర్ట్ స్టీల్ పైపు రెండుగా విరిగి పోయిన దృశ్యం ఫోటోలు తీసిన ప్రయాణికులు ప్రభాత వార్తకు పంపించారు. స్టేజి దగ్గరకు చేరుకునే సందర్భంలో ప్రయాణికులు కిందకు దిగే హడావిడిలో విరిగి పోయిన అట్టి పైపు తట్టుకొని బట్టలు తట్టుకొని కింద పడిపోతున్నట్లు ప్రయాణీకులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు ప్రమాదకరంగా ఉన్న పై బస్సు టీఎస్ 02 యూసి 6253 లో సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## డ్రైవర్ నిరక్ష్యంతో మళ్ళీ జారిన గ్రానేట్ బండ

### తప్పిన మూడవ అతి పెద్ద ప్రమాదం

### బండను వెంటనే తొలగించిన చిగురుమామిడి పోలీసులు

చిగురుమామిడి, ప్రభాత వార్త :





చిగురుమామిడి మండలంలో గ్రానైట్ బండలను మోసుకెళ్తున్న లారీల డ్రైవర్ల నిరక్ష ్యంతో బండలు జారి రోడ్డు మీద పడుతున్నాయి. ఆదివారం రోజున జరిగిన సంఘటన చూస్తే ఎంత పెద్ద ప్రమాదం తప్పిందో అర్థమవుతుంది. మండలంలో ఇప్పటివరకు గ్రానైట్ బండ జారి పడటం ఇది మూడవ ప్రమాదంగా స్థానికులు చెబుతున్నారు. సీతారాంపూర్ కు అతి సమీపంలో ఉన్న ప్రమాదకర మూల మలుపు వద్ద ఈ సంఘటన జరిగింది. బొమ్మనపల్లి క్వారీ నుండి లారీలో తీసుకొని వస్తున్న గ్రానైట్ బండ సీతారాంపూర్ స్టేజి సమీపమునకు రాగానే ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయిన లారీ డ్రైవరు అజాగ్రత్త వలన లారీలో ఉన్న గ్రానైట్ బండ జారి రోడ్డు మీద పడినట్లు వాహనదారులు, స్థానికులు అంటున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో చుట్టుపక్కల ఇతర వాహనాలు లేకపోవడం వలన అతి పెద్ద భయంకర ప్రమాదం తప్పినట్టు వారు చెబుతున్నారు. ప్రమాద ఘటన వివరాలు తెలుసుకున్న చిగురుమామిడి పోలీస్ వారు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని క్వారీ, లారీ యజమానిని విచారణ చేసి తక్షణమే గ్రానైట్ బండను రోడ్డు మీద నుంచి తీసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజా శ్రేయస్సు దృష్ట్యా వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఉండాలనే ఉద్దేశంతో చిగురుమామిడి ఏఎస్సై వీర తిరుపతి తన సిబ్బందితో కలిసి దగ్గర ఉండి ట్రాఫిక్ ను చూసుకుంటూ గ్రానైట్ బండను కంప్రెషర్ ద్వారా పగలగొట్టించి రోడ్డును ఎప్పటి మాదిరిగా క్లియర్ చేయించారు. రోడ్డు మీద జారి పడిన గ్రానైట్ బండను తొందరగా తొలగించేలా చర్యలు తీసుకున్న పోలీస్ శాఖను వాహనదారులు, స్థానికులు అభినందిస్తున్నారు.

## అనారోగ్యంతో యువకుడి ఆత్మహత్య

**బీర్ పూర్ ప్రభాత వార్త.** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం చిత్రవేణి గూడెం గ్రామానికి చెందిన 16 సంవత్సరాలు గల యువకుడు జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సికిందర్ 16 సంవత్సరాల వయసు అతను గత కొన్ని నెలల నుండి కడుపు నొప్పితో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్ లోని కెల్విన్ ఆసుపత్రి లో చేర్పించగా చికిత్స పొందుతూ మరణించినాడు అని మృతుడి తండ్రి కురిసెంగ మాను ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్.ఐ రాజు తెలిపారు.

# స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన సీపీ గౌష్ ఆలం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**



రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం నేడు క్షేత్రస్థాయిలో పర్యటించారు. మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ఆయన కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు , కౌంటింగ్ కేంద్రాలను వ్యక్తిగతంగా సందర్శించి, భద్రతా ఏర్పాట్లను సమీక్షి ంచారు. స్థానిక ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయబోయే కౌంటింగ్ కేంద్రాలను , స్ట్రాంగ్ రూమ్‌లను సిపి క్షుణ్ణంగా పరిశీలించారు. భవనాల సామర్థ్యం, ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలు, సిసిటివి నిఘా ఏర్పాటుపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతరం కట్టుదిట్టమైన నిఘా ఉండాలని, బందోబస్తు విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని స్పష్టం చేశారు. పోలీస్, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేసి ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్ర మంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఏసీపీలు వెంకటస్వామి, యాదగిరిస్వామి, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, తిరుమల్, ఖరీముల్లా ఖాన్ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## సాంస్కృతిక కళా వైభవాన్ని చాటిన అల్ఫోర్స్ "విహారి"

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**



విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే నైతిక విలువలపై అవగాహన కల్పించడమే కాకుండా వాటిని అమలుపరిచే విధంగా ప్రోత్సాహం అందించాలని ప్రముఖ నేపథ్య గాయని అదితీ భవరాజు, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ ప్రాంగణంలో "విహారి" పేరుతో వైభవంగా నిర్వహించినటువంటి పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమం నిర్వహించి వేడుకలను అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను ఏకాగ్రతతో సాధన చేసి పట్టు సాధించి వివిధ పోటీ పరీక్షలలో నైపుణ్యాన్ని ప్రదర్శించడమే కాకుండా ఘనవిజయాలు నమోదు చేయాలన్నారు. ప్రత్యేకంగా యువకులకు చాలా ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. యువత చదువు పట్ల శ్రద్ధ వహించడమే కాకుండా పోటీ పరీక్షలకు సన్నద్ధమై విజయాలను నమోదు చేయాలని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అవలంబిస్తున్న విద్యా విధానాలు చాలా ప్రశంసనీయమని తెలిపారు. ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ స్థానాలలో స్థిరపరిచారని కొనియాడుతూ నరేందర్ రెడ్డి కృషి తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి దోహదపడుతుందని ప్రశంసించారు. వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించినటువంటి పలు ప్రతిభాపాటవ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నృత్యాలు ఆలోచింపచేసాయి."అల్ఫోర్స్ విద్యాసంస్థల విజయ ప్రస్థానాన్ని" నృత్య రూపంలో ప్రదర్శించిన తీరు అత్యంతం ఆకట్టుకున్నది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు..

## ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజా గౌడ్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణంలోని మెప్మా భవనంలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల బ్యాలెట్ పేపర్ల ను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజా గౌడ్ పర్యవేక్షి ంచారు.మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ పేపర్ల ధృవీకరణ చేపట్టినట్లు తెలిపారు. నిర్దేశిత ఎన్నికల నిబంధనల ప్రకారం పరిశీలన ప్రక్రియ కొనసాగిందని తెలిపారు. బ్యాలెట్ పేపర్ల సీల్‌లు మరియు సీరియల్ నంబర్లను తనిఖీ చేశారు. సంబంధిత రికార్డులతో బ్యాలెట్ పేపర్ల వివరాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, ఎన్నికల సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొట్లాడి టిక్కెట్ ఇప్పించా

**గెలిపించే బాధ్యత గ్రామస్తులదే**

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో కొట్లాడి 7వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి మమత మల్లేశం కు టిక్కెట్ ఇప్పించానని, తన శ్రమ వృథా కాకుండా ఆమెను గెలిపించుకోవాల్సిన బాధ్యత సదాశివపల్లి గ్రామస్తులపైన ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.ఆదివారం కరీంనగర్ నగరపాలక సంస్థ ఏడవ డివిజన్ పరిధిలోని సదాశివపల్లి గ్రామంలో డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి బండి మమత కు మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కవ్వంపల్లి 1250 మంది ఓటర్లు మాత్రమే ఉన్న సదాశివపల్లి టిక్కెట్ ఇచ్చేందుకు నిరాకరిస్తే పట్టుబట్టి బండి మమతకు కాంగ్రెస్ టికెట్లు ఇప్పించానన్నారు. సదాశివ పల్లి ప్రజలంతా ఏకమై ఆమెను గెలిపిస్తారనే నమ్మకంతోనే మమతకు సీటు ఇప్పించినట్లు ఆయన వివరించారు. ఉన్న ఊరు కన్నతల్లి లాంటిదని, కన్నతల్లి లాంటి ఊరుకు సేవ చేసే అదృష్టం బండి మమతకు దక్కిందని ఆయన చెప్పారు. గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రజలంతా ఏకమై అఖండ మెజార్టీతో మమతను గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. ఒక్క ఓటు కూడా వృథా కాకూడదని, చేతి గుర్తుకు ఓటు వేసి మమతను ఆశీర్వదించాలని కోరారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్ ను గెలిపిస్తే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. సదాశివపల్లి గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే నిధుల నుంచే కాకుండా సుడా నిధులతో కూడా వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. బండి మమతను కార్పొరేటర్ గా గెలిపిస్తే ఈ గ్రామానికి అవసరమైన పనులకు నిధులు కేటాయిస్తానని చెప్పారు. మమతను సదాశివపల్లి ప్రజలు గెలిపిస్తారని నమ్మకం తనకు ఉందని, ఆ నమ్మకాన్ని వమ్ము కాకుండా చూడాల్సిన బాధ్యత సదాశివపల్లి గ్రామస్తుల పైననే ఉందని ఆయన పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి బండి మమతను గెలిపించడం ద్వారా సదాశివపల్లి గ్రామస్తులు అభివృద్ధికి బాట వేయాలన్నారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో శూన్యమని విమర్శించారు. గత పాలకులు ఏమి అభివృద్ధి చేశారో చూసామన్నారు. ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని, సన్న బియ్యం ఇవ్వలేదని, రైతు మాఫీ చేయలేదని ఆయన ఎద్దేవా చేశారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్ కార్పొరేటర్ గా మమతను గెలిపించుకోవడానికి సదాశివపల్లి ప్రజలు కంకణబద్దులు కావాలని ఆయన కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి బండి మమత, డివిజన్ పార్టీ అధ్యక్షుడు బండి మల్లేశం, మానకొండూర్,శంకరపట్నం,తిమ్మాపూర్,గన్నేరువరం మండల పార్టీ అధ్యక్షులు నందగిరి రవీంద్రచారి, గోపగోని బస్వయ్య గౌడ్, బండారి రమేష్, ముస్కు ఉపేందర్ రెడ్డి, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్, మోరపల్లి రమణారెడ్డి,తుమ్మనపల్లి శ్రీనివాసరావు, ఊట్కూరి వెంకట రమణారెడ్డి, మర్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, తిరుమల్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే అభివృద్ధిఎమ్మెల్యే

**మేడిపల్లి సత్యం**

**చొప్పదండి ప్రభాతవార్త**



పురపాలక సంఘం ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు పురపాలక సంఘం ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని చ 3,6,8,9,10,14 వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులకు మద్దతుగా నిర్వహించిన పలు సమావేశాల్లో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పట్టణాల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులకు ఓటేసి చొప్పదండి పట్టణాన్ని అభివృద్ధి చేసే అవకాశం కల్పించాలని కోరారు. చొప్పదండి పట్టణంలో గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తున్నామని అందరి ఆశీర్వాదంతో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు.కార్యక్రమలో మండల కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థులు, వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక సప్త శనివారం వ్రతం

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయము లో శనివారం సాయంత్రం సామూహిక సప్త శనివారం వ్రతం ఆలయ అర్చకులు బిర్నంది నర్సింహా చారి వైదిక నిర్వహణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారి అమ్మవారులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, అభిషేక అర్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో ధర్మపురి దేవస్థాన మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గొడికె రాములు, చిలువేరి విజయ్ కుమార్, శ్రీమతి చిట్యాల పద్మ, ఈవో ఎం. విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, తనుగుల రాజశేఖర్, కోటగిరి నరేష్, భక్తులు, మహిళలు పాల్గొన్నారు



# జగిత్యాల మున్సిపాలిటీలో 'కమలం' జోరు

## -అభివృద్ధి, అవినీతి రహిత పాలనే లక్ష్యం

## -బిజెపి నాయకులు కొండా లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;





జగిత్యాల మున్సిపాలిటీలో కమలాం జోరు కొనసాగుతుందని బిజెపి నాయకులు కొండ లక్ష మ్రణ్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పట్టణంలోని 19, 11, 10, 28, 42 వార్డులలో బీజేపీ అభ్యర్థుల తరఫున నాయకుడు కొండా లక్ష మ్రణ్ విస్తృత ప్రచారం నిర్వహించారు.ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను,బీజేపీ విజయ సంకల్పాన్ని ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా కొండా లక్ష మ్రణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పని వెనుక నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులే ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.దేశ ప్రయోజనాల కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మోడీ నాయకత్వాన్ని పట్టణ స్థాయిలోనూ బలోపేతం చేయాలి అని ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపాలిటీలో పేరుకుపోయిన అవినీతిని ప్రక్షాళన చేయాలంటే బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. బీజేపీ కౌన్సిలర్లు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం, వార్డుల సమగ్ర అభివృద్ధి కోసం పనిచేస్తారని హామీ ఇచ్చారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి ప్రవీణ్ మాట్లాడుతూ బిజెపి తోనే అభివృద్ధి కొనసాగుతుందని బిజెపి అభ్యర్థులను కౌన్సిలర్ల గెలిపించాలని పేర్కొన్నారు నరేంద్ర మోడీ పాలనలో దేశం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని అందులో భాగంగానే బిజెపి రాష్ట్రాలలో అభివృద్ధితోపాటు అవినీతి నిర్మూలన సాగుతుంది అన్నారు ప్రతి ఒక్కరు బిజెపి పార్టీని ఆదరించాలని దేశంలో అవినీతి నిర్మూలించాలంటే బిజెపికి ఓటు వేయాలని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రపంచంలో మొదటి స్థానంలో భారతదేశం ఉండబోతుందని పేర్కొన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.జరగబోయే ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్

## -ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ అభినందనీయం

## -ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ ను ప్రతి ఆదివారం స్మరణ చేయడం ఎంతో అభినందనీయమని జగిత్యాల ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యుజే (ఐజే యు) అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు జగిత్యాల జిల్లాలో కేంద్రంలో నీ తహసిల్ చౌరస్తా వద్ద ప్రతి ఆదివారం ఉదయం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గ సభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్ పూల పూలమాలవేసి స్మరించుకున్నారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శాల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు. అంబేద్కర్ గురించి విస్తృతంగా తెలుసుకొనుటకు స్వచ్ఛందంగా ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఇట్టి కార్యక్రమం అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు.ముఖ్య అతిథులు అధ్యక్షులు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... మహారాష్ట్రలోని చిన్న గ్రామంలో పుట్టి ప్రపంచ మేధావిగా గుర్తించబడుతున్న అంబేద్కర్ ఆదర్శనీయులని అన్నారు. భారత రాజ్యాంగం రచన కమిటీ చైర్మన్ గా ప్రపంచంలోని రాజ్యాంగలను అధ్యయనం చేసి అత్యుత్తమ సూత్రాలను అంశాలను మన రాజ్యాంగంలో పొందుపరిచి సామాజిక న్యాయం ఆర్థిక సమానత్వం కోసం కృషి చేశారని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమన్నారు. జనరల్ సెక్రెటరీ శశిధర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏడాది కాలంగా అంబేద్కర్ స్మరణం కార్యక్రమం నిర్వహించడం బహుజనుల హక్కులకై చేసిన త్యాగాలను గుర్తుచేసుకోవడం నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు నల్ల శ్యామ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ముసిపట్ల దేవేందర్ పట్టణ ప్రెస్ క్లబ్ కార్య నిర్వహణ కార్యదర్శి కడార్ల రంజిత్ కుమార్, మర్రిపెల్లి శ్రీనివాస్, మల్లికార్జున్,తెలంగాణ శక్తి ఎడిటర్ అనంతర కాంతారావు టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేనేని రవీందర్ రావు రాష్ట్ర తప్పుస్ కార్యదర్శి భువనగిరి దేవయ్య,అంబేద్కర్ సంఘం జిల్లా సీనియర్ నాయకులు దుమల గంగాధర్ దాసర్ల కమలాకర్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి కంటి అంజయ్య సుమన్ కారంగుల అభిషేక్ , కడారి రమేష్ బొల్లం ప్రభాకర్ , ఎస్ఎస్టి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కాయతి శ్రీనివాస్ పాల్గొన్నారు

# తుంగూరు సంతోషిమాత సేవాసమితి మహిళా మణుల సేవా కార్యక్రమం

బీర్ పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని అతి పెద్ద పుణ్యక్షేత్రం శ్రీ బీర్పూర్ లక్ష్మీ మ్మ నరసింహ స్వామి దేవస్థానంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా తుంగూరు గ్రామానికి చెందిన సంతోషిమాత సేవా సమితి మహిళా సభ్యులు 15 మంది ఐదు రోజులపాటు దేవస్థానం ప్రాంగణంలో నిర్విరమణ సేవా కార్యక్రమాలు చేశారు. ఐదు రోజులపాటు దేవస్థానం ప్రాంగణంలో సేదతీరుతో దేవస్థానం పరిసరాల పరిశుభ్రత తో పాటు దేవస్థానంలో భక్తుల సౌకర్యాల ఏర్పాట్లు భాగస్వామ్యం, ఆలయ సిబ్బందికి సహాయ సహకారాలు అందిస్తూ ఆలయంలో భక్తులను అదుపు చేయడంలో భక్తులకు సమాచారం అందించడంలో సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా సంతోషిమాత సేవా సమితి అధ్యక్షురాలు ఒద్దిపర్తి స్వాతి మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ మ్మనరసింహస్వామి వారికి సేవా కార్యక్రమాలు చేసుకోవడం తమ అదృష్టమని గతంలో తమ పూర్వికులు తుంగూరు గ్రామంలో స్వామివారికి సేవా కార్యక్రమాలు నిత్యం నిర్వహించేవారు అని అందులో భాగంగానే బీర్పూర్ లో బ్రహ్మోత్సవాలలో భాగంగా సేవ కార్యక్రమాలలో భాగస్వామ్యం కావడం జరిగిందని తెలిపారు. స్వామి వారికి సేవ చేసుకునే భాగ్యం కలగడం తమ అదృష్టంగా భావిస్తున్నామని ఎన్నో జన్మల పుణ్యఫలం ఉంటే తప్పించి ఇలా స్వామివారి సేవలో సేదతీరాటం సాధ్యం కాదని ఇలాంటి అవకాశం మళ్లీ మళ్లీ ఇవ్వాలని భగవంతుని కోరుకుంటున్నాట్టు సంతోషిమాత సేవాసమితి మహిళా సభ్యులు ఆనందంతో తెలిపారు. సేవా కార్యక్రమంలో పాల్గొన్న సంతోషిమాత సేవా కమిటీ మహిళ సభ్యులను దేవస్థానం అధికారులు,కమిటీ మరియు నరసింహ స్వామి భక్తులు అభినందించారు.





# జగిత్యాల వార్త

# ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా

## -8వ వార్డును సుందరంగా తీర్చిదిద్దుతా

## -8వార్డు స్వతంత్ర అభ్యర్థి కొక్కుల రమేష్

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



8వ వార్డు స్వతంత్ర అభ్యర్థి కొక్కుల రమేష్ తన మద్దతుదారులతో కలిసి ఆదివారం వార్డులో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.వార్డులోని ప్రతి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ప్రత్యక్షంగా కలిశారు.వార్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాలు,మంచినీటి ఎద్దడి వంటి మౌలిక సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.తానూ ఈ వార్డు బిడ్డనని, ఇక్కడి సమస్యలపై పూర్తి అవగాహన ఉందని ఆయన ఓటర్లకు వివరించారు. ఈ ఎన్నికల్లో ఆపిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఓటర్లను అభ్యర్థించారు ప్రచారంలో భాగంగా పెద్ద సంఖ్యలో మహిళలు యువత ఈ ప్రచారంలో పాల్గొని ఆయనకు మద్దతు ప్రకటించారు.తాను గెలిచిన వెంటనే వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని, సామాన్య ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని రమేష్ భరోసా ఇచ్చారు పార్టీలకతీతంగా తన వ్యక్తిత్వం సేవా దృక్పథాన్ని చూసి ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వార్డు ప్రజలకు అందజేస్తానని పేర్కొన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో వార్డు ప్రముఖులు, మహిళలు భారీ సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామక ఉద్యోగులకు కౌన్సిలింగ్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



కన్న తల్లి దండ్రులను పోషించక నిరాదరిస్తున్న కారుణ్య నియామకం పై, మెడికల్ ఇన్ వాలిడేషన్ పై ప్రభుత్వ ఉద్యోగాలు చేసుకుంటున్న వారు తమ తీరు మార్చుకోక పోతే సంబందించిన నియామక అధికారికి ఫిర్యాదు చేసి ఉద్యోగాలనుంచి సస్పెండ్ లేదా డిస్మిస్ చేయిస్తామని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ హెచ్చరించారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రంకు వివిధ జిల్లా ల్లో పనిచేస్తున్న కారుణ్య నియామక ఉద్యోగులను వారి తల్లి దండ్రుల ఫిర్యాదులపై పిలిపించి హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ ఇచ్చారు.ఆ కొడుకులు తమ తల్లి దండ్రుల పోషణకు సమ్మతించి అసోసియేషన్ కు ఒప్పంద పత్రాలు రాసిచ్చారు.ఈ కౌన్సిలింగ్ లో గౌరి శెట్టి విశ్వనాతం, పి. సి. హన్మంత్ రెడ్డి, ప్రకాష్ రావు, అశోక్ రావు, సంజీవ రావు,ఎం. డి. యాకూబ్ కరుణ పాల్గొన్నారు.

# దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్

రామగిరి ప్రభాతవార్త:

ర్తామగిరి మండలం నాగేపెల్లి గ్రామానికి చెందిన తోట శ్రీనివాస్ దశ దినకర్మ ఆదివారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి వారి కుటుంబసభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వేర్వేరుగాహాజరైన ఈ కార్యక్రమంలో నాగ పెల్లి సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్,ఆదివారం పేట సర్పంచ్ ఇల్లందుల సంజీవ్ మృతుడు శ్రీనివాస్ దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించారు. శ్రీనివాస్ మృతి పట్ల ఆ కుటుంబానికి ప్రగడ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏల్లే.రామ్మూర్తి, మాజీ సర్పంచ్ బాబురావు, ఎరుకల శ్రీనివాస్, తోట సతీష్, పోలు సంతోష్ పాల్గొన్నారు

# అధికార పార్టీ అభ్యర్థులు గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం...

### వరంగల్ మేయర్ గుండు సుధారాణి



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే వార్డులలో అభివృద్ధి సాధ్యమని వరంగల్ మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. ఆదివారం మెట్ పల్లి పట్టణంలో పలు కార్నర్ మీటింగ్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు 17 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైలారపు లింబాద్రి తో కలిసి వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు పేద మధ్యతరగతి ప్రజలకు అండగా నిలిచే పార్టీ ఏదైనా ఉందా అంటే అది కేవలం ఒక కాంగ్రెస్ పార్టీ అని అన్నారు గత పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో పేద మధ్యతరగతి ప్రజల కు చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా పేద కూడా కడుపునిండా అన్నం తినాలని సంకల్పంతో రేషన్ దుకాణాల ద్వారా దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియాని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం 2 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ రైతు రుణమాఫీ వంటి కార్యక్రమాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల ఊబిలోకి లాగినా కూడా సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. వార్డులు అభివృద్ధి చెందాలంటే అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపిస్తేనే మరింత అభివృద్ధి చెందుతాయని త్రాగునీరు రోడ్లు డ్రైనేజీలు వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాల కల్పనకు తప్పకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు వరంగల్ మేయర్ గుండు సుధారాణి, 17వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైలారపు లింబాద్రి, మైలారపు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ రాజుకు విశిష్ట పురస్కారం

### చందుర్తి ప్రభాతవార్త



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఆర్మీ ఉద్యోగి డాక్టర్ పేరుక రాజు విశిష్ట పురస్కారం అందుకున్నారు. ఆదివారం హైదరాబాదులోని త్యాగరాజ గాన సభ ఆధ్వర్యంలో నిర్వహించిన మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం పురస్కారాన్ని ప్రముఖ దర్శక నిర్మాతలు,సాహిత్య ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు. దేశ రక్షణ శాఖలో ఆర్మీ విభాగంలో జూనియర్ అధికారి హోదాలో విధులు నిర్వహిస్తూనే కవి,గాయకుడు అనువాదకుడి గానే కాకుండా సామాజిక బాధ్యత,జాతీయ విలువలు పెంపొందించేలా ఆయన రచనలు ప్రసిద్ధి చెందినవి. రాజు గ్రామీణ యువతను ప్రోత్సహించాలనే లక్ష్యంతో "మై గిఫ్ట్"అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి పేద అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారు. రాజు గతంలో స్వర్ణ కంకణం,నంది అవార్డు,విశిష్ట కవి రత్న పురస్కారాలను అందుకున్నారు.రాజు తాజాగా రచించిన "సాగు"సంపుటిక వివిధ భాషల్లో త్వరలో విడుదల కానుంది. ఆర్మీ రాజు అందుకున్న పురస్కారాన్ని దేశ రక్షణలో జవానులు, రైతులకు అంకితం చేశారు, అబ్దుల్ కలాం పురస్కారాన్ని అందుకున్న రాజు ను మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందించారు.

## సింగరేణి కార్మికులకు అన్యాయం జరగదు

### మెడికల్ బోర్డు కొనసాగుతుంది
### సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ
### సొంత ఇంటి పథకాన్ని త్వరలోనే అమలు చేస్తామని హామీ
### మంత్రి శ్రీధర్ బాబు,ముఖ్యమంత్రి హామీలతో కార్మికుల్లో హర్షం



**గోదావరిఖని, ప్రభాతవార్త:**సింగరేణి కార్మికులకు నష్టం కలిగించే ఏ నిర్ణయమూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. సింగరేణి కార్మికుల హక్కులు, భద్రత, భవిష్యత్తే ప్రజా ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యమని తెలిపారు. మెడికల్ బోర్డు అంశంపై కావాలనే విషప్రచారం చేస్తున్నవారికి హెచ్చరికగా మాట్లాడుతూ.. కార్మికుల్లో అపోహలు సృష్టించే ప్రయత్నాలను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదన్నారు.పుర ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం భూపాలపల్లి జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి సింగరేణి కార్మికులను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికులు పోషించిన పాత్ర చారిత్రాత్మకమని గుర్తు చేశారు. "సింగరేణి కార్మికుల కష్టం, చెమట ద్వారానే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అలాంటి కార్మికులకు అన్యాయం చేసే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు" అని స్పష్టం చేశారు.మెడికల్ బోర్డు రద్దు చేశారన్న ప్రచారాన్ని సీఎం పూర్తిగా ఖండించారు. "మెడికల్ బోర్డును ఆపేస్తున్నామన్నది అసత్యం. కార్మికుల ఆరోగ్య భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. మెడికల్ బోర్డు కొనసాగుతుంది. అవసరమైతే మరింత పటిష్టం చేస్తాం" అని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ అంశంపై విషప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వైభవంగా శ్రీ ముక్తేశ్వరస్వామి కళ్యాణ వేడుకలు

### గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలం లోని లక్ష్మీపూర్ గ్రామంలో శ్రీ ముక్తేశ్వరస్వామి దేవాలయంలో స్వామి వారి కళ్యాణ వేడుకలు బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్య చార్యులు అర్చకత్వంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు వేద మంత్రోచ్చారణల మధ్య అంగరంగ వైభవంగా కొనసాగాయి.కళ్యాణ మహోత్సవానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసం రాజశేఖర్, ఉపసర్పంచ్ సంగే రజిత, ఆలయ కమిటీ చైర్మన్ దావూ తిరుపతి, రాజేష్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## జిల్లా రా రైస్ మిల్ అధ్యక్షుడిగా పోచమ్మల ప్రవీణ్ కుమార్

### జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా రా రైస్ మిల్ అధ్యక్షుని గా పోచమ్మల ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవంగా నికయ్యారు. పుల్లూరినారాయదాస్ ఆశ్రమం లో జరిగిన మిల్లర్ల సమావేశం లో ఏక గ్రీవంగా తీర్మానం చేసారు ప్రధాన కార్యదర్శిగా రాచకొండ విజయ్ కోశాధికారిగా నాగేందర్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ గా ఇరుకుల్లా విక్రమ్, ఆనంతులు శ్రీధర్ జాయింట్ సెక్రటరీ గా సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి,బట్టు ప్రవీణ్, పెద్ది శ్రీరాములు, ఆనంతులశ్రీధర్,నాగమల్ల గంగాధర్, పెరుక శ్రీనివాస్, పలువురు మిల్లర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లా రా రైస్ మిల్ సంగాభివృద్ధికి సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ప్రవీణ్ ఏకగ్రీవ ఎన్నిపట్ల పలువురు అభినందనలు వ్యక్తం చేశారు.

# మెట్‌పల్లి వార్త

## సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

### రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం





**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రత్యేక అధికారిని రజిత ఆధ్వర్యంలో ఆదివారం సమాచార హక్కు చట్టం పై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఏ సలీం ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సహ చట్టంపై అవగాహన కల్పిస్తూ మాట్లాడారు. పౌరులు ప్రభుత్వ సంస్థల నుంచి సమాచారాన్ని అధికారికంగా తీసుకోవడానికి ఇది ఒక సాధనమని అన్నారు. దీని వల్ల అవినీతి తగ్గించడం, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం, ప్రభుత్వ వీధుల్లో పారదర్శకతను పెంపొందించేందుకు సహ చట్టం ఉపయోగపడుతుందని ఆయన విద్యార్థులకు వివరించారు. అంతేకాకుండా గృహహింస చట్టం, డయల్ 100, నిర్బంధ విద్య చట్టం, ఇతర మహిళా చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహ చట్టం జోనల్ సెక్రటరీ పరంకుశం నర్సయ్య, జిల్లా సెక్రెటరీ సామల్ల గంగాధర్, యు భాగ్యలక్ష్మి, ఈసీ మెంబర్ ఎస్. విజయలక్ష్మి, ఎన్. లక్ష్మి నారాయణ, ఎన్. కిషన్, జి. ప్రశాంత్, మురళీధర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## భార్యతో గొడవలు,మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

### నర్సింగాపూర్ కెనాల్‌లో మృతదేహం లభ్యం

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** కుటుంబ కలహాలు,మద్యపాన వ్యసనం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయి.గత రెండు రోజులుగా కనిపించకుండా పోయిన ఓ వ్యక్తి, ఆదివారం ఉదయం కెనాల్‌లో శవమై తేలాడు. వివరాలు ఇలా ఉన్నాయి టి.ఆర్. నగర్ గ్రామానికి చెందినషేక్ నయీమ్ 43, తండ్రి సలీం, గత కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలోనే భార్యతో తరచూ గొడవలు జరుగుతుండేవి. మనస్పర్థల కారణంగా గత ఐదు నెలలుగా నయీమ్ తన భార్యకు దూరంగా ఉంటూ,తల్లి జరీనా బేగం వద్దే నివసిస్తున్నాడు.2026 ఫిబ్రవరి 06 న సాయంత్రం సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లిన నయీమ్ తిరిగి రాకపోవడంతో ఫిబ్రవరి 07 కుమారుడి ఆచూకీ కోసం వెతికిన తల్లి జరీనా బేగం,ఫలితం లేకపోవడంతో శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు.ఫిబ్రవరి 08 ఆదివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో నర్సింగాపూర్ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్‌లో ఒక మృతదేహం తేలుతూ ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అది నయీమ్ మృతదేహంగా గుర్తించారు.కుటుంబ సమస్యలు, మద్యానికి బానిస కావడంతో జీవితంపై విరక్తి చెంది నయీమ్ కెనాల్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.లేదా మరేదైనా ఇతర కారణాలు ఉన్నాయా అనే కోణంలో కూడా పోలీసులు విచారిస్తున్నారు.మృతుని తల్లి ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ ఎస్సై ఆర్. ఉమా సాగర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.




## మున్సిపల్ ఎన్నికలపై పకడ్బందీగా నిఘా

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రజలు భయభ్రాంతులకు లోను కాకుండా,స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు యంత్రాంగం పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి ఆదివారం ప్రకటనలో తెలిపారు.ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో జరిగేందకు చెక్‌పోస్టులు, వీడియో సర్వైలెన్స్ బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని చెప్పారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అక్రమ మద్యం కట్టడిపై ప్రత్యేక దృష్టి సారించామని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే వారిపై పోలీస్ నిఘా నిరంతరం ఉంటుందని తెలిపారు.ఎవరైనా ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసేలా వ్యవహరించినా, డబ్బు, మద్యం లేదా ఇతర ప్రలోభాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.సోమవారం 5 గంటలకు ఎన్నికల ప్రచారం ముగుస్తున్న నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిక్కచ్చిగా అమలు చేస్తున్నామని తెలిపారు.ప్రచార గడువు ముగిసిన తర్వాత ఎటువంటి ర్యాలీలు, సభలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.



ప్రజలు ఎన్నికల నియమావళిని గౌరవించి శాంతియుత ఎన్నికలకు సహకరించాలని కోరారు.ప్రచారానికి బయటి నుంచి వచ్చిన వ్యక్తులు సోమవారం సాయంత్రం ఐదు గంటలలోపు సిరిసిల్ల మున్సిపల్ పరిధిని ఖాళీ చేసి వెళ్లాల్సిందిగా ఆదేశించారు .సిరిసిల్ల ఓటర్లు ఉత్సాహంగా ముందుగానే పోలింగ్ స్టేషన్ చేరుకొని వాళ్ళ ఓటు హక్కు వినియోగించుకోవాల్సిందిగా తెలిపారు .

## మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ఎన్నికలకు సంబంధించి అధికారులు, సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తి చేశామని తెలిపారు.ప్రణాళిక ప్రకారం ముందుకు...మున్సిపల్ ఎన్నికల కోడ్ విడుదల అయిన వెంటనే ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పక్కా ప్రణాళిక ప్రకారం..అధికారులు సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించి, పూర్తి చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పక్కాగా చేసేలా ప్లాన్ రూపొందించారు. సిరిసిల్ల, వేములవాడ లోని సినారె కళామందిరాల్లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ అండ్ కౌంటింగ్ కేంద్రాల్లో ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. సిరిసిల్ల, వేములవాడలోని స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్ చెక్ పోస్టులను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పలుమార్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు.



## పాపయ్య పల్లెలో ఉచిత వైద్య శిబిరం..

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త**



..తంగళ్ళపల్లి మండలం పాపయ్య పల్లె గ్రామంలో శిరీష మల్టీ స్పెషాలిటీ వారి ఆధ్వర్యంలో పిల్లలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ చేన్నవేని పరశురాములు ప్రారంభించారు.ఈ వైద్య శిబిరంలో పిల్లలకు పరీక్షలు చేసి ఉచితంగా మందులను శిరీష హాస్పిటల్ వైద్య బృందం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన శిరీష హాస్పిటల్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరశురాములు,డాక్టర్లు రాకేష్,రమేష్,ఉప సర్పంచ్ గోగు అనిల్,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా మాజీ మంత్రి పాటీ జయంతి వేడుకలు



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖ మంత్రి పాటీ రాజం 87వ జయంతి వేడుకలు ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పాటి రాజం నగర్ లోని పాటీ విగ్రహానికి పలువురు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఆయన చేసిన అభివృద్ధిని కొనియాడారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ప్రసన్న సాయి, ప్రణీత ప్రేమ్ కుమార్, జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం, మాజీ జడ్పిటిసి మల్లు గారి నర్సా గౌడ్, వార్డ్ సభ్యులు రెడ్డిమల్ల రాజనర్సు, మున్నూరు కాపు సంఘ నాయకులు కూర సురేష్, కాలనీవాసులు మల్యాల రాజ్వీర్ , దోసల ఉపేంద్ర, దోసల విజయ్ కుమార్, దోసల రామచంద్రం, తోలేటి సుదర్శన్, దోసల ప్రేమ్ కుమార్, గొల్ల నిశాంత్, షెరిపల్లి భానుచందర్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## కొత్తపల్లి పంచాయతీకి వాటర్ డిస్పెన్సర్ ఫ్యాన్లు వితరణ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీకి వాటర్ డిస్పెన్సర్, మూడు ఫ్యాన్లను వితరణగా ఆదివారం అందజేశారు. గ్రామానికి చెందిన కీర్తిశేషులు చీర్లవంచ దుబ్బరాజ్యం జ్ఞాపకార్థం వారి కుమారులు శ్రీనివాస్, రాజేష్ లు పదివేల విలువ గల ఆక్వా వాటర్ డిస్పెన్సర్, అదేవిధంగా కండక్టర్ మెడ ఎల్లయ్య జ్ఞాపకార్థం డాక్టర్ మెడ మహేష్, మెడ భాస్కర్ లు మూడు సీలింగ్ ఫ్యాన్లు గ్రామ పంచాయతీ కార్యాలయానికి వితరణగా అందజేశారు. దాతలుగా ముందుకు వచ్చి అందజేసిన వారికి కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ నాగపురి బుచ్చెల్లి బాలరాజు గౌడ్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘ భవనానికి భూమి పూజ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలంలోని ముస్కాన్ పేట, అనంతగిరి గ్రామాలలో మహిళా సంఘ భవనాలకు స్థానిక సర్పంచులు ఆదివారం భూమిపూజ చేశారు.శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో ఈజీఎస్ కింద ఒక్కొక్క భవనానికి10 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని,విద్య, మహిళా సంక్షేమం, పేదల గృహావసరాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు.గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులు భవిష్యత్ తరాలకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి,పోచమ్మ దేవాలయ చైర్మన్ అంతగిరి,ఉపసర్పంచ్ లు లావణ్య,కిషన్ సిసిలు వెంకటేశం,రామచంద్రం, వార్డు సభ్యులు,వి వో ఏ లు పుష్పలత,రాజు, అరుణ,మహిళ సంఘ సభ్యులు, పాల్గొన్నారు.

## సీ ఎం కప్ పోటీలో మండల క్రీడాకారుల ప్రతిభ



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మానకొండూర్ నియోజక వర్గ స్థాయి సీ ఎం కప్ పోటీలలో ఇల్లంతకుంట మండల టీంలు ప్రతిభ కనబరిచాయి.ఆదివారం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలలోబాలుర విభాగంలోవాలీబాల్ ప్రథమ స్థానం,కబడ్డీ విభాగంలో బాలురు, బాలికల ద్వితీయ స్థానం,ఖో ఖో విభాగంలో బాలుర టీం ద్వితీయ స్థానంలో నిలిచారు.పోటీలలో ప్రతిభ కనబరచిన టీముల క్రీడాకారులు పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయులు సంపత్ రావు,సాన బాబు తెలిపారు.

## అహంకారానికి ఆత్మగౌరానికి మధ్య జరుగుతున్న యుద్ధం

**ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు కేటీఆర్ కు లేదు నేతన్నలకు నిరంతరం ఉపాధి కొరకు కోటి చీరాల ఉత్పత్తిచేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**

సిరిసిల్లలో జరిగే మున్సిపల్ ఎన్నికలు అహంకారానికి ఆత్మగౌరవానికి జరిగే యుద్ధమని చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేతన్నలకు నిరంతరం ఉపాధి కొరకు కోటి మంది మహిళలకు కోటి చీరలు అందించే విధంగా ఉత్పత్తిని అందజేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం బకాయి పెట్టిన 300 కోట్లను విడుదల చేశామని తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు 500 కు సిలిండర్ అందించామని అన్నారు. సిరిసిల్ల ప్రజలు తీసుకునే నిర్ణయానికి రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. రైతులకు సన్న ధాన్యానికి 500 బోనస్ అందజేసి రాష్ట్ర ప్రజలకు సన్నబియ్యాన్ని అందజేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దక్కిందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం అందించడం కేటీఆర్ ఇష్టం లేదని పేర్కొన్నారు. రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం లో అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశామన్నారు. నేతన్నలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించాలన్నారు. ఈ ప్రాంత నేతన్నల కు మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. గతంలో ఈ ప్రాంతంలో 35 వేల అంత్యోదయ కార్డులు ఉండే దానిని బిఆర్ఎస్ ప్రభుత్వం తొలగించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ రావు, డిసిసి అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ నాయకులు తదితరులు పాల్గొన్నారు






# ఎంత నిర్బంధం చేసినా విజేత గెలుపును ఆపలేరు

## 7వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి ప్రచార జోరు

**మంథని ప్రభాతవార్త:**

మంథని మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇనుముల విజేత సత్యనారాయణ కు అధికార పార్టీ పోలీసుల ద్వారా ఎంత నిర్బంధం చేసినా తాము ఇనుముల విజేత ను గెలిపించు కుంటామని వార్డు ప్రజలు బహిరంగంగా చెబుతున్నారు. అదివారం వార్డు లో ప్రచారం నిర్వహించిన ఇనుముల విజేత సత్యనారాయణ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. వార్డు పరిధిలో ప్రచారం నిర్వహిస్తున్న ఇనుముల విజేత సత్యనారాయణకు వార్డు లో జననీరాజనం పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నీ నమ్ముకున్న ఇనుముల కుటుంబానికి పార్టీ టికెట్ ఇవ్వకుండా అవమానించటంతో పాటు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇనుముల విజేత సత్యనారాయణ ను పోలీసులను అడ్డం పెట్టుకొని ఇబ్బంది పెడుతున్నారని వార్డు ప్రజలు అంటున్నారు. ఇనుముల కుటుంబానికి అండగా ఉండి గెలిపించు కుంటామని ధీని కోసం ఎంత వరకైనా పోరాడుతారని వార్డు ప్రజలు ఇనుముల విజేత సత్యనారాయణ కు భరోసా ఇస్తున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా ఏసి గుర్తు పైన పోటీ చేస్తున్న ఇనుముల విజేత సత్యనారాయణ కు వార్డు పరిధిలోని విశ్వబ్రాహ్మణ వీధి, భగత్ నగర్ , దొంతుల వాడ, దిల్ కుషి నగర్ , రజక వాడ, నాయి బ్రాహ్మణ వీధి, మహాలక్ష్మి దేవాలయం వీధి, ఉస్మాన్పుర వీధి తో పాటు వార్డ్ పరిధిలోని



అన్ని ప్రాంతాల ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారు. అధికార పార్టీ నుండి ఎన్ని రకాల ఒత్తిడి వచ్చినను తామంతా ఇనుముల విజేత సత్యనారాయణ అండగా ఉంటామని అంటున్నారు.వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ గత పది సంవత్సరాల నుండి వార్డు లోని ప్రజలకు భరోసాగా నిలిచిన ఇనుముల సత్యనారాయణకు ఈ ఎన్నికల సమయంలో మేము భరోసాగా ఉండి గెలిపించు కుంటామని వార్డు ప్రజలు ధీమా ఇస్తున్నారు.అదివారం7వ వార్డులో ప్రచారం నిర్వహించిన ఇనుముల విజేత సత్యనారాయణ మాట్లాడుతూ 7వ వార్డు ప్రజలు తనకు అండగా ఉంటూ ముందుకు నడిపిస్తున్నారని వారు తమ కుటుంబానికి ఇస్తున్న భరోసా తో మేము ఎల్లప్పుడూ వారి రుణపడి ఉంటామని ఆమె అన్నారు. తమను పోలీసులు ప్రచారం నిర్వహించ కుండా ఇబ్బందులు పెడుతున్న వార్డు ప్రజలు తమ కుటుంబానికి అండగా ఉన్నారని ఆమె అన్నారు.

# మంచికి మారు పేరు గుజ్జుల కుమార్

◆ పెద్దపల్లికి నిధులు నీళ్లలా పారిస్తా

◆ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి నియోజకవర్గ సమగ్రాభివృద్ధిలో భాగంగా 5వ వార్డు అభ్యర్థి గుజ్జుల కుమార్ నాయకత్వం పట్టణానికి ఎంతో అవసరమని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. ఆదివారం పెద్దపల్లిలోని టీచర్స్ కాలనీలో నిర్వహించిన భారీ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ, మంచికి మారు పేరు గుజ్జుల కుమార్ అని, నిరంతరం ప్రజల కోసం పరితపించే గుజ్జుల కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముఖ్యంగా టీచర్స్ కాలనీ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిన గుజ్జుల కుమార్, తన పట్టుదలతో ప్రభుత్వం నుండి 3 కోట్ల 75 లక్షల రూపాయల భారీ నిధులను మంజూరు చేయించుకు న్నారని, ఇది ఆయనకు ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే పట్టణ అభివృద్ధి కోసం 74 కోట్లు ఖర్చు చేశామని, రాబోయే రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో మరో 100 కోట్లు తీసుకువచ్చి పెద్దపల్లిని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణం చేపట్టే సామాన్యులను ఇబ్బంది పెట్టి లక్షలాది రూపాయలు వసూలు చేసిన అవినీతి పాలనకు చెక్ పెట్టాలంటే, గుజ్జుల కుమార్ వంటి సమర్థుడైన నాయకుడిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ఓటర్లపై ఉందన్నారు. వార్డు అభివృద్ధిలో గుజ్జుల కుమార్ పాత్ర కీలకం కాబోతుందని, హస్తం గుర్తుపై ఓటు వేసి ఆయనను అఖండ మెజార్టీతో గెలిపించాలని విజయ రమణారావు విజ్ఞప్తి చేశారు.

# 21వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

■ కాంగ్రెస్ అభ్యర్థి స్వర్గం సాగర్

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 21వ వార్డులో ఒక్కసారి అవకాశం కల్పిస్తే అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ అందుబాటులో ఉంటానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్వర్గం సాగర్ తెలిపారు. బిజెపి టిఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే లాభం లేదని అధికార కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే 21 వ వార్డు అభివృద్ధి చెందుతుందని సాగర్ తెలిపారు. వార్డు పరిధిలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం నిర్వహించారు.ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థిస్తూ ఒక్కసారి అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ గుర్తు చేయి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సాగర్ విజ్ఞప్తి చేశారు.



# ఆశీర్వదించి గెలిపించండి..

▶24 వ వార్డును ఆదర్శవార్డు గా తీర్చిదిద్దుతా..

▶బిఆర్ఎస్ అభ్యర్థి నామాల కమలాకర్..

**వేములవాడ ప్రభాతవార్త:**



ఆశీర్వదించి గెలిపిస్తే 24వ వార్డును ఆదర్శ అవార్డుగా తీర్చిదిద్దుతానని బిఆర్ఎస్ అభ్యర్థి నామాల కమలాకర్ అన్నారు. ఒక అవకాశం ఇస్తే ప్రజలందరినీ కడుపులో పెట్టుకొని చూసుకుంటానని తెలిపారు. ఆదివారం 24 వార్డ్ లో ఇంటింటా ప్రచారం నిర్వహించాడు. ప్రచారంలో ప్రజలు అడుగడు గనా బ్రహ్మ రథం పట్టారు. ప్రజల మద్దతు చూస్తుంటే నామాల కమలాకర్ గెలుపు ఖాయమని అనిపిస్తుంది. ఆయన ప్రచారశైలి ప్రత్యర్థులకు వణుకు పుట్టించింది. వార్డులో ఎక్కువమంది బంధువులు ఉండటంతో మద్దతు అనుభవంగా పెరిగింది. దీంతో గెలుపు పై ఆయన ధీమా వ్యక్తం చేశారు.వార్డ్ అభివృద్ధికి తన సొంత మేనిఫెస్టో పెట్టుకున్నాడు.ఆడబిడ్డ పుడితే 10 వేల రూపాయలు,ఆడపిల్ల పెళ్లికి 20 వేల రూపాయలు సొంతంగా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానన్నారు. ప్రతి వీధిలో డ్రైనేజీ, సిసి రోడ్లు వేయిస్తానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తానన్నారు. నిరంతరం వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని ఒకసారి ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# 2వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి

## -జోరు ప్రచారంలో దూసుకుపోతున్న కుమార్

**మంథని ప్రభాతవార్త:**



మంథని మున్సిపల్ ఎన్నికలలో 2వ వార్డు నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న అరెపల్లి కుమార్ ప్రచారం లో ఇతర పార్టీల అభ్యర్థుల కన్నా ముందున్నారు. ఈ వార్డు లోనే బిఆర్ఎస్ నియోజక వర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ నివాసం ఉండటం ఆయన కు కలసి వచ్చింది. అదేవిధంగా కుమార్ గతం లో కాన్సిలర్ గా పనిచేసిన అనుభవం ఎంతో ఉపయోగకరంగా మారనున్నదని. 2వ వార్డులో బిఆర్ఎస్ సానుభూతి పరులు ఎక్కువగా ఉండటంతో పాటు ఇక్కడ మున్నూరు కాపు సామాజిక వర్గం ఎక్కువ గా వీరు బిఆర్ఎస్ కు అనుకూలంగా ఉండే అవకాశం కనిపిస్తుంది. ఆదివారం ప్రచారం చేసిన కుమార్ కు వార్డు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ వార్డు అభివృద్ధి కి కృషి చేస్తామని తెలిపారు.

# 13వ వార్డులో గెలుపు బాటలో విజయ కుమార్

■అన్ని వర్గాల మద్దతు బిఆర్ఎస్ పార్టీకే

**మంథని ప్రభాతవార్త:**



మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 13వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంథని విజయకుమార్ అన్ని సామాజిక వర్గాల వారు ఉండగా ప్రచారం చేయడం తో గెలుపు బాటలో ముందున్నారు. 13వ వార్డులో విజయ్ కుమార్ కుటుంబానికి మంచి పేరు ఉండటంతో పాటు వార్డులో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉన్న ఆయన తన వంతుగా సేవచేసే వ్యక్తిగా పేరు ఉంది.బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన విజయ కుమార్ కు ఈ వార్డులో అధిక సంఖ్యలో వారి సామాజిక వర్గానికి చెందిన వారు ఉండటం ఆయనకు ఎంతో కలసి వచ్చింది. మంథని విజయకుమార్ కు వార్డు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారు. మండలంలోని చిన్న ఓదాల గ్రామంలో వీరికి ఉన్న వ్యవసాయ భూములను పేద ప్రజలకు దానం చేయడం తో వారి కుటుంబానికి ఉన్న ఉదారత గుణాన్ని ప్రజలు గుర్తించారు. కాగా 13వ వార్డులో బిఆర్ఎస్ పార్టీకి ఆదరణ రోజు రోజుకు పెరుగుతుంది. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్,మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజతో పాటు బిఆర్ స్ శ్రేణులు విజయకుమార్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో అందరికన్నా ముందున్న విజయ్ కుమార్ గెలుపు కోసం వార్డు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారు. దీనిలో భాగంగా అదివారం ఆయన వార్డు పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను గెలిపిస్తే వార్డు ప్రజలకు సేవకునిగా ఉండి పనిచేస్తా అన్నారు.

# ప్రచారంలో పాల్గొన్న ఆర్ కె నాయుడు

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**ప్రజల మద్దతుతో దూసుకుపోతున్న 38వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి శ్రావణి కిషోర్‌కు మద్దతుగా జనసేన పార్టీ ఇంచార్జ్ ఆర్ కె నాయుడు ఆదివారం ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులు వస్తేనే వారి కష్టాలు తీరుతాయన్నారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండే శ్రావణికి మద్దతుగా ఉండి గెలిపించాలని కోరారు.ఇంటింటి ప్రచారం నిర్వహించి రాబోయే ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో ప్రజలు, జనసేన కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.






# వార్డులో ప్రతి సమస్య పరిష్కరిస్తా

**○వార్డు అభివృద్ధి ప్రథమ లక్ష్యం**

**○40వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అడువాల జ్యోతి లక్ష్మణ్**

**జాతీయ బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగం జగిత్యాల పట్టణంలోని 40వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి!!అడువాల జ్యోతి లక్ష్మణ్!!ఆదివారం భారీ స్థాయిలో ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి ఇంటినీ సందర్శిస్తూ, ప్రతి గడప తొక్కి ఓటర్ల ఆశీస్సులు కోరారు. ముఖ్యంగా మహిళా ఓటర్లకు కుంకుమ తిలకం దిద్ది, వారి మద్దతు కోరగా.. మహిళలు ఆమెకు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జగిత్యాల ఎమ్మెల్యే!!డా. సంజయ్ కుమార్, జిల్లా డిసిసి అధ్యక్షులుగా జంగి నందయ్య సహకారంతో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. వార్డులో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ తాగునీటి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో



పరిష్కరిస్తానని ఓటర్లకు భరోసా ఇచ్చారు. చేయి గుర్తుకు!!ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. కాంగ్రెస్ శ్రేణుల నినాదాలతో వార్డులో సందడి వాతావరణం నెలకొంది. చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధికమైన గెలిపించాలని పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, వార్డు ఇన్చార్జులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వార్డ్ ప్రజల మద్దతు కూడగట్టుకుంటున్న 5వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిని నాగలక్ష్మి

**⊙ స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొంటున్న మహిళలు, యువకులు**

**ధర్మపురి, ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల్లో 5 వ వార్డ్ నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని వేముల నాగలక్ష్మి ప్రతిరోజు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహిస్తుండగా, వార్డ్ ప్రజల మద్దతు కూడగట్టుకుంటుంది. దాంతో నాగలక్ష్మి చేస్తున్న ఎన్నికల ప్రచారంలో ఆయా వార్డ్ కు చెందిన యువకులు, మహిళలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు. విద్యావంతురాలైన నాగలక్ష్మి కి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సంపూర్ణ మద్దతు ఉండడంతో 5వ వార్డ్ లోని సమస్యల పరిష్కారం కోసం వార్డు ప్రజలకు ఆమె హామీ ఇవ్వడంతో వార్డ్ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. నాగలక్ష్మి భర్త వేముల రాజేష్ సైతం తన మిత్రబృంద సభ్యులతో కలిసి ప్రతి రోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. నాగలక్ష్మి గత



ఎన్నికల్లో సైతం కౌన్సిలర్ గా పోటీ చేసి విజయం సాధించగా, తాను ప్రాతినిథ్యం వహించిన వార్డ్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చెందేలా ఆమె కృషి చేశారు. దాంతో ప్రస్తుతం నాగలక్ష్మి పోటీ చేస్తున్న 5 వ వార్డ్ ప్రజలు ఆమె నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. వార్డు ప్రజలు చేతి గుర్తు పై ఓటు వేసి తనను గెలిపిస్తే, వార్డ్ ను ఆదర్శ వార్డ్ గా తీర్చిదిద్దుతానని ఆమె హామీ ఇస్తున్నారు.

## 26వ వార్డు ప్రజల భద్రతే నా బాధ్యత

**-26వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి**

**గొల్లపల్లి మాధవిలత డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ బలపరిచిన 26వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గొల్లపల్లి మాధవిలత చంద్రశేఖర్ గౌడ్ ఆదివారం వార్డులో విస్తృతంగా పర్యటించారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన మహిళలతో కలిసి ఆమె వార్డులోని వీధివీధినా భారీ ర్యాలీ నిర్వహించి, ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ వార్డు ప్రజలకు పలు కీలక హామీలను ప్రకటించారు వార్డు ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ వార్డులో దొంగతనాల భయం ఎక్కువగా ఉన్నందున, ప్రజల రక్షణ కోసం ప్రతి గల్లీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వార్డులోని ప్రతి కుటుంబానికి హెల్త్ కార్డులు అందిస్తామని, తద్వారా మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. గత కొన్ని



సంవత్సరాలుగా రాజా గౌడ్ సుశీల ట్రస్ట్ ద్వారా ప్రజలకు సేవ అందిస్తున్నామని సామాజిక బాధ్యతగా ప్రతి నెలమూడవ గురువారం నాడు వార్డులో ఉచితంగా బిపి షుగర్ పరీక్షలు నిర్వహిస్తామని వెల్లడించారు. వార్డు అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని, కేవలం ప్రజలకు సేవ చేయాలనే భావనతోనే ఎన్నికల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు ఈ ఎన్నికల్లో తనను ఆదరించి చేయి గుర్తు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. వార్డులో ప్రతి ఒక్కరు చేదు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వార్డును అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలుపుతా

**-అందరి సహకారంతో రోడ్లు డ్రైనేజీలు మౌలిక వసతులు కల్పిస్తా**

**-23వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి వెలమల సౌజన్య రెడ్డి నిఖిల్ రెడ్డి**

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:** జగిత్యాల పట్టణంలోని 23వ వార్డును అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని, వార్డు ప్రజల ఆశీర్వాదంతోనే అభివృద్ధి సాధ్యమని జగిత్యాల మున్సిపాలిటీ 23వ వార్డు స్వతంత్ర అభ్యర్థి వెలమల సౌజన్య రెడ్డి నిఖిల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ఆమె ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వార్డులోని ప్రతి సమస్యను క్షుణ్ణంగా అధ్యయనం చేశానని, ప్రజలు తనను గెలిపిస్తే మౌలిక సదుపాయాల కల్పనకు ప్రథమ



ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మద్దతుతో వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని భరోసా ఇచ్చారు. ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో తనకు కేటాయించిన ఆపిల్ గుర్తుపై ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను ఆమె అభ్యర్థించారు. వార్డు ప్రజల సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని, నిరంతరం అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని పేర్కొన్నారు. వార్డులో డ్రైనేజీ సమస్య గాని రోడ్డు సమస్యలు గానీ విద్యుత్ దీపాలు గాని మంచినీరు సౌకర్యాన్ని ఎ లాంటి సమస్యలు ఉన్న పరిష్కారమే నా ధ్యేయంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. వార్డులో ఎలాంటి సమస్యనైనా వార్డు ప్రజలు నా దృష్టికి తెచ్చిన వెంటనే 24 గంటలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 17వ వార్డు మార్పు కోరుతోంది.. ‘సింహం’ దూసుకుపోతోంది

**◗ పేదల పక్షపాతి కొలిపాక చిరంజీవికి బ్రహ్మరథం..**

**◗ భర్త విజయం కోసం రంగంలోకి సతీమణి సంధ్య**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి మున్సిపాలిటీ 17వ వార్డు రాజకీయ ముఖచిత్రం ఇప్పుడు ఒక కొత్త మలుపు తిరిగింది. మాట ఇస్తే తప్పని వ్యక్తిగా, పేదల కష్టాల్లో పాలుపంచుకునే ఆపద్బాంధవుడిగా పేరున్న కొలిపాక చిరంజీవి, ఏఐఎఫ్‌బి అభ్యర్థిగా సింహం గుర్తుపై తన ప్రచార పర్వంతో వార్డును హోరెత్తిస్తున్నారు. గతంలో సామాజిక కార్యకర్తగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన అనుభవం ఉండటం, నిరంతరం ప్రజల మధ్యే గడపడం ఆయనకు ఇప్పుడు కొండంత అండగా నిలుస్తోంది. కేవలం ఎన్నికల వేళ మాత్రమే వచ్చే నాయకులకు భిన్నంగా, వార్డులోని ప్రతి గల్లీలో సమస్యలపై పోరాడుతున్న చిరంజీవికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోంది. ఒక కార్యకర్తలా పనిచేసే నాయకుడిగా గుర్తింపు పొందిన ఆయనను ఈసారి ఎలాగైనా గెలిపించుకోవాలని 17వ వార్డు ఓటర్లు నిశ్చయించుకున్నారు. శనివారం వార్డులో నిర్వహించిన ఎన్నికల ప్రచారం ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. చిరంజీవి ధర్మపత్ని కొలిపాక సంధ్య మహిళా గళమై రంగంలోకి దిగారు. గడపగడపకు వెళ్లి, తన భర్తకు కేటాయించిన సింహం గుర్తును ఓటర్లకు చూపిస్తూ, వార్డును అభివృద్ధి చేసే వ్యక్తికి పట్టం కట్టాలని అభ్యర్థించారు. తన భర్త గెలుపు కేవలం ఒక పదవి కోసం కాదని, 17వ వార్డు రూపురేఖలు మార్చడమే ఆయన ఏకైక లక్ష్యమని సంధ్య గారు వివరించిన తీరు మహిళలను ఎంతగానో ఆకట్టుకుంది. వార్డులోని ప్రతి ఇంటి వద్ద ఆమెకు మంగళహారతులతో నీరాజనాలు పలికిన మహిళలు, తమ మద్దతు ఖచ్చితంగా చిరంజీవికేనని, మార్పు కోసం ‘సింహం’ గుర్తుకే ఓటు వేస్తామని ముక్తకంఠంతో చాటిచెప్పారు. వార్డులో ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న రోడ్లు, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని చిరంజీవి గట్టిగా హామీ ఇస్తున్నారు. 17వ వార్డును జిల్లాలోనే ఒక ఆదర్శవంతమైన "క్లీన్ అండ్ గ్రీన" వార్డుగా తీర్చిదిద్దే సంకల్పంతో ఉన్న ఆయన, అవినీతికి తావులేని పాలన అందిస్తానని ప్రజలకు భరోసా ఇస్తున్నారు. నాయకుడిలా కాకుండా ఒక సేవకుడిగా ఉండే చిరంజీవిని భారీ మెజారిటీతో కౌన్సిలర్‌గా గెలిపించేందుకు వార్డు ప్రజలు ఏకమయ్యారు.

## గంగాధర్ గెలుపే లక్ష్యంగా ఓట్లు వేయాలి

**◈8వార్డులో జువ్వాడి నర్సింగ రావు**

**◈మహిళల సంక్షేమం కాంగ్రెస్తోనే సాధ్యం**

**కోరుట్ల, ప్రభాతవార్త:**



మున్సిపల్ ఎన్నికల పోరులో 8వ వార్డు అభ్యర్థి తోట గంగాధర్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న తోట గంగాధర్ విజయమే లక్ష్యంగా శనివారం జువ్వాడి స్వయంగా వార్డులోని ప్రతీ గల్లీలో ప్రచారం చేపట్టారు. ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమంతో పాటు మహిళల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. మొండి పట్టుదల గలవాడని, ఏదైనా పని కావాలంటే పట్టుబట్టి సాధించే, గంగాధర్ కు ఒక్క అవకాశంకల్పిస్తే వార్డు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తారని, మీలో ఒక్కడిగా ఉండి సమస్యలు పరిష్కరిస్తారని, వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.

# రెండేళ్లు గడిచినా ఒక్క హామీ కూడా నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం

-- ప్రజలను మోసం చేసిన పాలనపై నిలదీయాలి

-- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి





**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో ఒక్కటైనా అమలు చేయకుండా కాలం వెళ్లదీస్తోందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. జమ్మికుంట పట్టణంలోని 12, 22, 23, 24, 25, 30, 15వ వార్డుల్లో, హుజురాబాద్ మామిండ్ల వాడ, సిటీ సెంట్రల్ చౌరస్తాలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ జరిగింది. ఆదివారం మున్సిపల్ ఎన్నికల వార్డు స్థాయి ప్రచార సమావేశాల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుంచారు.

ప్రజలారా... ఒక్కసారి నిజంగా ఆలోచించండి, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఒక్కటైనా అమలు చేశారా...? అని ప్రశ్నించారు. 420 హామీలు ఇచ్చి, ఒక్క హామీ కూడా నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఎందుకు ఓటేయాలి అని ఎమ్మెల్యే నిలదీశారు. రైతులు, కార్మికులు, యువతకు అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా బస్తాలు కూడా సకాలంలో అందించలేని స్థితిలో ఉందని, రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరిని ఎమ్మెల్యే ఎండగట్టారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లేవు, నిరుద్యోగ భృతి లేదు అంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు బాకీ కార్డుగా మారిన కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పాలన మొత్తం బకాయిల పాలనగా మారిందని పేర్కొంటూ, వివిధ వర్గాలకు సంబంధించిన బకాయిలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. ఇలా ప్రతి వర్గాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఓటేయాలని ఎమ్మెల్యే ప్రశ్నించారు. జమ్మికుంట పట్టణ అభివృద్ధి, తాగునీరు – డ్రైనేజీ – రోడ్లు, పారిశుధ్యం, వీధి దీపాలు, పేదల గృహాల సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికల సమయంలో మీ ఇంటి ముందుకు వచ్చే కాంగ్రెస్ నాయకులను వారి హామీలపై గట్టిగా ప్రశ్నించండని, మాయమాటలు నమ్మొద్దని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. మన తెలంగాణను కాపాడుకోవాలంటే, హుజురాబాద్ నియోజకవర్గ గౌరవం నిలబెట్టాలంటే, జమ్మికుంట, హుజురాబాద్ అభివృద్ధి కొనసాగాలంటే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పనులు చేసే ప్రభుత్వం కావాలా...అభివృద్ధి విరోధకులు కావాలా...?

-- వొడితల ప్రణవ్




**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:** పనులు చేసే ప్రభుత్వం కావాలా.... అభివృద్ధి విరోధకులు కావాలా... అని ప్రజలను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని హోరెత్తిస్తుంది. ప్రచారంలో భాగంగా ఆదివారం జమ్మికుంట పట్టణంలోని 25, 26, 27, 28, 12, 22, 23, 24, 7 వార్డులలో ప్రచారం నిర్వహించి కార్నర్ మీటింగ్ లో జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి సిఎన్ రెడ్డి, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వీధుల్లో తిరుగుతున్నప్పుడు అనేక సమస్యలు ఎదురవుతున్నాయని, గత 10 సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభివృద్ధి ఏం చేయలేదని, ఇక్కడున్న ఎమ్మెల్యే కి సోషల్ మీడియాలో హైప్ తప్ప అభివృద్ధిపై దృష్టి లేదని, సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే పరిష్కారం చూపెడుతుందని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదవారికి ఆసరాగా నిలుస్తున్నారని, అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వానికి, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా స్పష్టంగా ఉందని బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు అప్పుడు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని, వార్డుల్లో ఉన్న డ్రైనేజ్, సిసి రోడ్లు, ఇతర సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని వార్డుల అభ్యర్థులు, వార్డు ఇంచార్జీలు, సీనియర్ నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చేనేత కుటుంబానికి చేయూత...

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు వేముల శ్రీనివాస్ కొద్ది రోజుల క్రితం మృతి చెందగా సమాచారం అందుకొన్న ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ఆదేశానుసారం ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణ సాగర్ మృతిని కుటుంబానికి పది వేల రూపాయలను చేయుతనందించారు. ఆయన వెంట అందె కుమార్, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నామని విజేందర్, నామని అన్నారావు లు ఉన్నారు.

# శివరాత్రి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

వీణవంక, ప్రభాత వార్త:

మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా వీణవంక మండల కేంద్రంలోని శివాలయంలో ఆదివారం లడ్డూలతో మహాభిషేకం నిర్వహించారు. అనంతరం శివరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించిన ఆలయ కమిటి చైర్మన్ రామిడి శ్రీనివాస్, ఉప సర్పంచ్ తాళ్లపల్లి మహేష్, వాసవి క్లబ్ వనిత క్లబ్ సభ్యులు అల్లంకి సాంబమూర్తి, రమేష్, నాగన్న, విశ్వంభర్, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.



# హుజూరాబాద్ వార్త



# బాలికలలో మేధాశక్తిని పెంపొందించడమే లక్ష్యం

వీణవంక, ప్రభాత వార్త:



బాలికలలో మేధాశక్తిని పెంపొందించడమే వాయిస్ – 4 సంస్థ లక్ష్యమని ఫీల్డ్ కో ఆర్డినేటర్ బి. బిందు తెలిపారు. పిఎం శ్రీ టిజిఎంఎస్ ఘన్ముకుల వీణవంక పాఠశాలలో వాయిస్ ఫోర్ సంస్థ ఫౌండర్ అనూష భరద్వాజ్ ఆధ్వర్యంలో హర్ వాయిస్ దిశా కార్యక్రమంలో భాగంగా ఈనెల 2 నుండి వ 11 తేది వరకు 7, 8, 9 తరగతుల 104 మంది బాలికలకు మెలుకువలు, నడవడిక, సమాజంలో ఏ విధంగా ఉండాలి అనే దానిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఫీల్డ్ కోఆర్డినేటర్ బిందు తెలిపారు. మనల్ని మనం ఎలా రక్షించుకోవాలని, మేధాశక్తిని ఏ విధంగా మెరుగుపరుచుకోవాలి అనే దానిపై విద్యార్థులకు అవగాహన చేయడం జరిగిందని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో బాలికలు ముందంజలో ఉండాలనే ఉద్దేశంతో ఈ వాయిస్ – 4 సంస్థ అనేక రూపాలలో కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్నట్లు ఫీల్డ్ కోఆర్డినేటర్ బిందు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కౌన్సిల్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# నియోజకవర్గ స్థాయి సిఎం కప్ పోటీలు ప్రారంభం

హుజురాబాద్, ప్రభాత వార్త:



హుజురాబాద్ నియోజకవర్గ స్థాయి సెకండ్ ఎడిషన్ ఆఫ్ చీఫ్ మినిస్టర్స్ కప్ క్రీడా పోటీలు ఆదివారం హుజురాబాద్ మండలం చెల్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యాయి. ఈ క్రీడల్లో 500 మంది క్రీడాకారులు వివిధ క్రీడల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంతడుపుల కస్తూరి, మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్, విశ్రాంత ఫీజికల్ డైరెక్టర్ సొల్లు సారయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరి చిరుత శ్రీనివాస్, 7 మండలాల ఎస్జీఎఫ్ కార్యదర్శిలు శ్రీలత, పోతన శ్రీనివాస్, బి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివయ్యకు మహా రుద్రాభిషేకం

**రుద్రంగి ప్రభాత వార్త:** రుద్రంగి మండల కేంద్రంలోని అడవి ప్రాంతంలో గల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర ఆయలంలో శివ స్వాములు, భక్తులు ఆదివారం వైభవంగా మహా రుద్రాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో వేదపండితులు ఉదయం నుంచి పూజలు, అభిషేకాలు లాంటి కార్యక్రమాలు జరిపించారు. ఈ సందర్భంగా శివ స్వాములు మాట్లాడుతూ.. కోరిన కోర్కెలు తీర్చే శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామివారి కృపతో గ్రామస్తులు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ భక్తులతో కలిసి శివ స్వాములు రుద్రాభిషేకం చేయడం జరిగిందన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్లు పల్లికొండ రెడ్డి, సామ మోహన్ రెడ్డి, నాయకులు ఇప్ప మహేష్, ఆలయ కమిటీ సభ్యులు, శివ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# మేయర్ పీఠం కాంగ్రెస్ దే ?

### రామగుండం కార్పొరేషన్ కోట పై అధికార పార్టీ జెండా!

### గెలిచిన ఏ పార్టీ అభ్యర్థి అయినా చివరికి కాంగ్రెస్‌లోకే?

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

రామగుండం నగర పాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వాతావరణం రోజురోజుకు ఆసక్తికరంగా మారుతోంది. బరిలో ఉన్న అభ్యర్థుల సంఖ్య, పార్టీల మధ్య పోటీ ఒకెత్తయితే.. తెరవెనుక సాగుతున్న రాజకీయ వ్యూహాలు మరో ఎత్తుగా కనిపిస్తున్నాయి. బహిరంగ ప్రచారంలో తీవ్రంగా పోటీ పడుతున్న పార్టీలు.. ఫలితాల అనంతరం ఏర్పడే సమీకరణలపై మాత్రం అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా మేయర్ పీఠం ఎవరికి దక్కనుందనే అంశంపై రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. గత అనుభవాలను పరిశీలిస్తే, రామగుండం రాజకీయాల్లో ఒక ప్రత్యేక ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు పార్టీ మారడం, అధికార పార్టీ వైపు చేరడం ఇక్కడ కొత్తేమీ కాదు. గత కార్పొరేషన్‌లోనూ ఇదే పరిస్థితి పునరావృతమైంది. స్వతంత్రులు, ఇతర పార్టీల తరఫున గెలిచిన కార్పొరేటర్లు చివరకు కాంగ్రెస్‌కు మద్దతుగా నిలవడం ద్వారా అధికార పీఠం అదే పార్టీకి దక్కింది. ఇప్పుడు కూడా అదే సీన్ రిపీట్ కానుందా అనే ప్రశ్న రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీతో పాటు స్వతంత్ర అభ్యర్థులు గట్టిగానే బరిలో ఉన్నారు. అయితే ఎవరు ఎన్ని సీట్లు గెలిచినా.. చివరికి సంఖ్యాబలం కాంగ్రెస్‌కే అనుకూలంగా మారే అవకాశాలున్నాయనే అభిప్రాయం వినిపిస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్న కార్పొరేటర్ల జాబితా ముందుగానే సిద్ధమైందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. అధికారంలోకి వచ్చిన పార్టీకి మద్దతు ఇవ్వడం ద్వారా అభివృద్ధి పనులు వేగంగా జరుగుతాయన్న భావన కార్పొరేటర్లలో బలంగా ఉండటమే ఇందుకు కారణమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ సమీకరణల వెనుక కీలక పాత్ర పోషిస్తున్నది స్థానిక ఎమ్మెల్యేనే అన్న అభిప్రాయం విస్తృతంగా వినిపిస్తోంది. "అష్టదిగ్బంధనం" చేసినట్లుగా అన్ని దిశల నుంచీ రాజకీయంగా తన పట్టును బలపరచుకున్న ఎమ్మెల్యే.. ఎన్నికల ఫలితాలు ఎలా వచ్చినా మేయర్ పీఠం కాంగ్రెస్‌కే దక్కేలా వ్యూహాలు అమలు చేస్తున్నారని ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు. కార్పొరేటర్లతో ముందస్తు సంప్రదింపులు, హామీలు, భరోసాలు ఇప్పటికే పూర్తయ్యాయన్న మాట రాజకీయ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. మరోవైపు, ప్రత్యర్థి పార్టీలు ఈ పరిస్థితిని మార్చేందుకు ప్రయత్నిస్తున్నా.. గెలిచిన అభ్యర్థులను నిలబెట్టుకోవడంలో గతంలో ఎదురైన అనుభవాలు వారిని ఆందోళనకు గురిచేస్తున్నాయి. పార్టీ మార్పులను అడ్డుకునేలా కఠిన నిర్ణయాలు తీసుకుంటామని బహిరంగంగా ప్రకటిస్తున్నప్పటికీ.. ఫలితాల తర్వాత పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంటుందన్న భావన కార్యకర్తల్లోనే వ్యక్తమవుతోంది. ఇక స్వతంత్ర అభ్యర్థుల పాత్ర కూడా కీలకంగా మారనుంది. స్వతంత్రంగా గెలిచినా, అధికార పార్టీతో కలిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్న భావన వారిలో బలంగా ఉంది. ఈ కారణంగా వారు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. మొత్తానికి రామగుండం కార్పొరేషన్ ఎన్నికలు కేవలం సీట్ల లెక్కలకే పరిమితం కాకుండా.. ఫలితాల అనంతరం జరిగే రాజకీయ మార్పులపై ఆధారపడి ఉండనున్నాయి. అభ్యర్థులు ఎవరు గెలిచినా, పార్టీలు ఎలా మారినా.. చివరికి మేయర్ పీఠం మాత్రం కాంగ్రెస్‌కే దక్కేలా పరిస్థితులు తయారవుతున్నాయన్న అభిప్రాయం బలపడుతోంది. ఇది నిజమవుతుందా? లేక ఓటర్లు ఇచ్చే తీర్పు ఈ రాజకీయ లెక్కలను తలకిందులు చేస్తుందా? అన్నది ఫలితాల రోజున తేలనుంది.

## పెద్దపల్లి వార్త



# విద్యుత్ సమస్యల పరిష్కారానికి లోకల్ కోర్టు ఏర్పాటు

**ఓదెల, ప్రభాతవార్త:**

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఫిబ్రవరి 10వ తేదీన పొత్కపల్లి సబ్ స్టేషన్ ఆవరణలో ప్రత్యేక లోకల్ కోర్టు ఏర్పాటు చేసినట్లు టీజీఎస్పీడీసిఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్పర్సన్ తెలిపారు ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ల మార్పు, వోల్టేజ్ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థ అభివృద్ధి,లోపాలు ఉన్న మీటర్ల మార్పు, కొత్త సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీస్ పేరు మార్పు, అధిక బిల్లులపై ఫిర్యాదులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు వంటి అంశాలకు సంబంధించి వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందజేయాలని తెలిపారు.

# అంతర్జాతీయ కిక్ బాక్సింగ్‌లో కాంస్య పథకం

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండలం గూడెం గ్రామం కు చెందిన ఒజ్జ మల్లేష్ కుమారుడు సిద్దార్థ కిక్ బాక్సింగ్ లో జాతీయస్థాయిలో దూసుకెళుతున్నారు ఈనెల 4 నుండి నేటి వరకు ఢిల్లీలో అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలు నిర్వహించారు అండర్ 12 కాంపిటీషన్స్ లో వివిధ దేశాలతో పోటీపడి మూడవ స్థానంలో విజయం సాధించి కాంస్య పథకం స్వంతం చేసుకున్నారు తెలంగాణ అసోసియేషన్ తరుపున ఒకే ఒక్కడు హాజరై ఈ మెడల్ సాధించడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేశారు గతంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో బంగారు పతకాలను సాధించారు అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించడం పట్ల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు తప్పనిసరి

## అదనపు కలెక్టర్ అరుణ శ్రీ

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

ఫిబ్రవరి 11న జరగనున్న మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన వసతుల ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ సమీక్ష నిర్వహించారు. ఆదివారం నగర పాలక సంస్థ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో సమావేశమై ఎన్నికల నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు, చక్రాల కుర్చీలు తదితర కనీస వసతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఓటర్ల సహాయార్థం ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని, అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వైద్య శిబిరాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. పోలింగ్ రోజున అవసరమైన సేవలు అందించేందుకు వలంటీర్లను కూడా అందుబాటులో ఉంచాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, సాఫీగా సాగేందుకు ఆయా పోలింగ్ కేంద్రాల్లో సంబంధిత



వార్డు అధికారులు, వార్డు అసిస్టెంట్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లను పర్యవేక్షించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న లోపం కూడా చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సెక్రటరీ మహేశ్వర్ రెడ్డి, ఆర్.ఓ. ఆంజనేయులు, డి.ఈ. శాంతి స్వరూప్, ఏ.ఈ. జమీల్, టి.పి.ఎస్. నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.

# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏఐఎఫ్టీయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి. రత్నకుమార్, రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దపల్లి శాంతి నగర్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, కేంద్రం కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా మార్చడం, రైతు వ్యతిరేక చట్టాలను తేవడం వల్ల శ్రామిక వర్గాల హక్కులు హరించుకుపోతున్నాయని మండిపడ్డారు. కార్పొరేట్ శక్తుల కోసం అడవుల్లో నరమేధం కొనసాగిస్తున్నారని, బర్మాగడ్ అడవుల్లో లోకేటి చందర్ ఏ ప్రభాకర్, పడ్కాల్ స్వామి సహా ఏడుగురిని కాల్చి చంపడం రాజ్యాంగ విరుద్ధమని ఖండించారు. అసంగటిత కార్మికులు, పేదల జీవనోపాధి కోసం ఈ సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుద్ధుల రమేష్, ఏ. శంకర్, జి. సురేష్, రవీందర్, కోరేపు మల్లేష్, లలిత, మమత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి

## -అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

## -మాజీ జెడ్పీ చైర్మన్ దావ సంత సురేష్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందజేశామని మాజీ జెడ్పి చైర్మన్ దా వసంత సురేష్



పేర్కొన్నారుమున్సిపల్ ఎన్నికల్లో భాగంగా జగిత్యాల పట్టణంలోనీ 6 వ వార్డ్ లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి నీలి ప్రతాప్ కు మద్దతుగా ఇంటింటా తిరిగి ప్రచారం చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ హయంలో జగిత్యాల పట్టణం 60 సంవత్సరాలలో కానీ అభివృద్ధి 10సంవత్సరాలలో జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 సంవత్సరలు ఐన ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని, అధికారం కోసం ఆరు గ్యారెంటీలు, 420 హామీలంటూ జూటా మాటలు చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వనికి బుద్ధి చెప్పాలంటే మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుపై వేసి జగిత్యాల మున్సిపల్ పైన గులాబీ జెండా ఎగరవేయాలని అన్నారు.

## అబాకస్ లో సత్తా చాటిన సరస్వతి విద్యార్థులు

రామడుగు ప్రభాతవార్త :




రామడుగు మండలం వెలిచాల సరస్వతి హైస్కూల్ విద్యార్థులు అబాకస్ రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటి జీనియస్ అవార్డులు సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. విశ్వమ్ ఎడ్యుటెక్ హైదరాబాద్ లో ఆదివారం నిర్వహించిన పోటీల్లో దైవాల విశ్వజిత్, చిమ్మల్ల మనస్వి, మేకల భవిష్య అబాకస్ విజ్వలైజేషన్ లో కన్సోలేషన్ బహుమతులు పొందినట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలో సత్తాచాటిన విద్యార్థులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చి దిద్దుతున్నామని అన్నారు కార్పొరేట్కు దీటుగా గ్రామీణ ప్రాంతంలో విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు ఈ సందర్భంగా అవార్డు సాధించిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు

## మాల యువజన సంఘం అధ్యక్షునిగా కర్ర సందీప్

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని గుమ్మలాపూర్ గ్రామ మాల యువజన సంఘం అధ్యక్షునిగా కర్ర సందీప్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ మేరకు ఆదివారం నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా కర్ర సందీప్ ఉపాధ్యక్షులుగా కునమల్ల దేవరాజ్ కోశాధికారిగా బత్తుల హరీష్ ప్రచార కార్యదర్శిగా కళ్లెం ప్రసాద్ చిట్టి ఏజెంట్గా కునమల్ల మధు సభ్యులుగా కునమల్ల మధు దొంత ఆనంద్ దుంపల పవన్ దుంపల ఐలేందర్ బత్తుల మల్లేశం బత్తులలక్ష్మణ్ ఉయ్యాల శేఖర్ బత్తుల నర్సింగం కునమల దేవదాస్ దాసరి శ్రీనివాస్ బత్తుల శైలేందర్ బత్తుల నర్సింగ్ ఉయ్యాల సంజీవ్ తదితరులు ఎన్నికయ్యారు

## కోయిలో కోయిలో డీజే జానపద పాట చిత్రీకరణ

గంగాధర,ప్రభాత వార్త:

మండలంలోని గట్టుబుత్కూర్ గ్రామ పరిసర ప్రాంతాల్లో ప్రముఖ సింగర్ !! యాక్టర్ మెరుగు ప్రవీణ్ తమ తాజా డిజె జానపద పాట "కోయిలో కోయిలో "పాట చిత్రీకరణ నిర్వహించారు ఈ పాటలో మెరుగు ప్రవీణ్ హీరోగా నటించగా హీరోయిన్గా తన్విక కెమెరామెన్ గా వేణు దాసరి సేవలు అందించగా డ్యాన్సర్లుగా శేఖర్,రాహుల్,ఆదర్శ్,కీర్తన, మాలతి,గణేష్,పాల్గొన్నారు.పల్లె అందాలను ప్రపంచానికి పరిచయం చేయడమే ప్రధాన లక్ష్యంగా కోయిలో కోయిలో పాటను రూపొందిస్తున్నట్లు పల్లె ఫోక్ వైబ్స్ ఛానల్ యూనిట్ వెల్లడించింది.గ్రామ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే ఈ జానపద పాట ప్రేక్షకుల ముందుకు రానున్నదని తెలిపారు





## అబాకస్ లో విస్డం స్కూల్ విద్యార్థుల ప్రతిభ

చిగురుమామిడి, ప్రభాత వార్త:

కరీంనగర్ లోని కల్యాణి గార్డెన్ లో ఆదివారం రోజున జరిగిన జిల్లా స్థాయి అబాకాస్ పోటీ పరీక్షల్లో భాగంగా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామం లోని విస్డం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కు చెందిన 1 వ తరగతి ఈ దీపిక మొదటి బహుమతి, 3 వ తరగతికి చెందిన ఏ. సహస్ర 3వ బహుమతి, 4 వ తరగతికి చెందిన టీ.దీపాన్విత లు గెలుపొందారని పాఠశాల కరస్పాండెంట్ కంది సంధ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోర సత్యనారాయణ తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. దీనికి ఎంతగానో కృషి చేసిన గణిత బోధకులు శ్వేత, సౌజన్య గార్లను పాఠశాల యాజమాన్యం అభినందించారు. తమ పాఠశాలో విద్యను అభ్యసించే విద్యార్థులకు తరగతుల వారి సబ్జెక్ట్ లతో బాటు అబాకస్ లాంటి గణిత నైపుణ్యాలను కూడా పెంపొందిస్తాన్నామని పాఠశాల యాజమాన్యం ప్రభాత వార్త తో అంటున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



పెద్దపెల్లి జిల్లా 8 వ ఇంక్లైన్ కాలనీ శాంతినికేతన్ విద్యాసంస్థ లో 20002001 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపెల్లి సమీపంలో ఓ రిసార్టులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. చిన్ననాటి మిత్రులను కలుసుకొని నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం వారి ఉన్న స్థితిగతులను పరిచయం చేసుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ రాళ్ల బండి శంకర్ ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తమకు గురువులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రచారంలో కోట శ్యాంకుమార్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:



ప్రచారం కొత్త పుంతలు తొక్కిస్తూ వార్డు ప్రజల దీవెనలతో దూసుకెళుతున్నారు 21వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి, కరీంనగర్ భారతీయుడిగా పేరు తెచ్చుకున్న కోట శ్యాం కుమార్. డివిజన్ సమస్యలు తీర్చడం కోసం పోటీలో నిలుచున్నానని, తాను ప్రజల సేవకున్నె తప్ప, పెత్తనం చెలాయించే వ్యక్తిని కానని చెపుతూ అవకాశం ఇవ్వాలన్నారు. ప్రజల వద్దకు పాలన అమలు చేస్తామంటూ, తనకు అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు.చదువుకున్న వ్యక్తికి అవకాశం ఇస్తే అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ సందర్భంగా ప్రజలను కలుస్తూ వారి సాధక బాధకాలు అడిగి తెలుసుకున్నారు. డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, అవకాశం కల్పించాలని కోరారు. 21వ డివిజన్ దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ప్రజలకు తెలిపారు. ప్రచారంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటూ 21వ డివిజన్ లో విజయం తథ్యమని నినాదాలు చేస్తూ, స్వతంత్ర అభ్యర్థి కోట శ్యాం కుమార్ కు మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు

# చొప్పదండి వార్త




## వెంకటేశ్వరుని దేవాలయం నిర్మించాలని కేంద్రమంత్రి కి వినతి

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం లో వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించేందుకు ఆలయం నుండి అనుమతులను ఇప్పించాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కుల సంఘాల నాయకులు చీకట్ల లచ్చయ్య కటకం భూమయ్య తదితరులు కోరారు గతంలో ఆదరణకు నోచుకున్న కళ్యాణమండపం నేడు నిరాధారణకు గురైందని మిగిలిన స్థలములో వెంకటేశ్వరుని దేవాలయాన్ని నిర్మిస్తే భక్తులకు అనుకూలంగా ఉంటుందని కోరారు ఈ సందర్భంగా బండి సంజయ్ తిరుమల తిరుపతి దేవస్థానం తో మాట్లాడి అనుమతులను ఇప్పించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు

## మృతిని అంత్యక్రియలకు ఆర్థిక చేయుత

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని తగురు మామిడికుంటకు చెందిన లింగంపల్లి నరసయ్య అనారోగ్యంతో మృతి చెందగా పలువురు ఆర్థిక చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఒకటో వార్డు సభ్యులు వడ్లూరి సరిత శ్రీనివాస్ రెండో వార్డు అభ్యర్థులు కొట్టే సునీత అశోక్ దంపతులు కొట్టే విజయ్ లు నగదును అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు మృతుని ఆర్థిక పరిస్థితి బాగాలేని విషయం తెలుసుకొని మీరు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు సంతాపం తెలిపి కుటుంబ సభ్యు లను ఓదార్చారు ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు

## అక్షయ విద్యార్థికి రాష్ట్ర రైసింగ్ స్టార్ అవార్డు

చొప్పదండి ప్రభాతవార్త,

మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థికి రాష్ట్రస్థాయిలో రైసింగ్ స్టార్ అవార్డు లభించింది ఈ మేరకు రాష్ట్రస్థాయిలో నిర్వహించిన అబాకస్ పోటీలలో పాఠశాలకు చెందిన ప్రవస్థి జిల్లా స్థాయిలో మొదటి స్థానం సంపాదించి రాష్ట్రస్థాయికి ఎంపికయి హైదరాబాదులో నిర్వహించిన అబాకస్ పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయి రైజింగ్ స్టార్ అవార్డును అందుకున్నారు ఈ మేరకు విశ్వం ఎడ్యుకేషన్ డైరెక్టర్లు అవార్డును ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాలలోని విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్నామని అన్నారు విద్యుత్ తో పాటు క్రీడా సాంస్కృతిక రంగాలలో విద్యార్థులను భాగస్వాములను చేస్తున్నామని పేర్కొన్నారు గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్కు దీటుగా విద్యను అందిస్తున్నామని అన్నారు



# 5 వ రాష్ట్రస్థాయి ఓపెన్ స్టైల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో హనుమాజీపేట విద్యార్థుల హవా

వేములవాడ రూరల్, ప్రభాత వార్త:





వేములవాడలో ఫిబ్రవరి 8వ తేదీన నిర్వహించిన 5వ రాష్ట్రస్థాయి ఓపెన్ స్టైల్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో హనుమాజీపేట పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. ఈ పోటీలలో హనుమాజీపేట పాఠశాల నుండి 18 మంది విద్యార్థులు పాల్గొని వివిధ విభాగాలలో ఉత్తమ ప్రదర్శన చూపి స్వర్ణ, రజత, కాంస్య పతకాలను గెలుచుకున్నారు. స్పారింగ్ విభాగంలో బుర్ర తపస్వి బంగారు పతకం (గోల్డ్ మెడల్) సాధించింది. కథ విభాగంలో నైమిశా, ధరణి, నందిత, తపస్వి లు గోల్డ్ మెడల్స్ గెలుచుకున్నారు. అలాగే కోడం గ్రీష్మ సిల్వర్ మెడల్ సాధించగా, భవ్య శ్రీ, వర్షిత, శ్రీవల్లి, శృతిక లు బ్రాంజ్ మెడల్స్ సాధించి పాఠశాల ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో చాటారు. మంచి ప్రతిభ కనబరిచిన హనుమాజీపేట పాఠశాల విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ చిట్నేని శ్రీకాంత్ రావు గారు, ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రముఖులు ఘనంగా అభినందించారు. విద్యార్థుల కృషి, క్రమశిక్షణ, కఠిన శిక్షణ ఫలితంగానే ఈ ఘన విజయం సాధ్యమైందని వారు తెలిపారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# జ్యోతిరావు పూలే విగ్రహంపై దాడి చేసిన వారిని శిక్షించాలి

భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మహనీయుడు జ్యోతిరావు పూలే విగ్రహం ను అవమాన పరిచిన ఆర్ఎస్ఎస్ గుండాల పై చర్యలు తీసుకోవాలని భీమ్ ఆర్మీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో కాన్సిరాం విగ్రహం వద్ద ఆయన మాట్లాడుతూ రామచంద్రాపూరం మండలంలో తెల్లాపూర్ గ్రామంలో పూలే విగ్రహాన్ని తొలగించి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలని ఆర్ఎస్ఎస్ మతోన్మాద గుండాలు చేసిన ఘటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలీసుల సమక్షంలోనే జ్యోతిరావు పూలే విగ్రహం దాడి చేయడం సిగ్గు చేటు అని, ఈ దాడి మహనీయుని విగ్రహంపై కాదు దేశంలోనీ ఎస్సి, ఎస్టీ బీసీ సమాజం పైనే దాడిగా చూడాలన్నారు. మహాత్మా జ్యోతిరావు ఫూలే ఈ దేశం లో బ్రాహ్మనిజం నిర్మించిన అసమానతలపై పోరాటం చేశారని, స్త్రీలకు విద్య అందించడం , వితంతు వివాహాలు జరపడం, అంటరానితనాన్ని నిర్మూలించడం వంటి సమాజంలో ఉన్న ఆసమానతలపై సమానత్వం కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. పూలే విగ్రహాన్ని అవమానపరిచిన దుండగులను వెంటనే అరెస్టు చేసి వారికి శిక్ష పడలా చేయాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఇక్కడ రాజు ,శీను , అజయ్, కిరణ్ సన్నీ, రోషన్ , ప్రసన్న కుమార్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

## -భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఆదివారం వైభవంగా జరిగింది, ప్రతి సంవత్సరం స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది, విశ్వనామ సంవత్సర మాఘ సప్తమిని పురస్కరించుకొని ఉదయం 11 గంటలకు కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కళ్యాణ వేడు కలకు గ్రామస్తులే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాలు నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు, భక్తులకు ఆలయ శాశ్వత కమిటీ చైర్మన్ జెపి రావు, గ్రామ సర్పంచ్ చిలుక మల్లేశ్వరి అంజిబాబు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు, ఈ కల్యాణ వేడుకలకు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించి ప్రత్యేక పూజలు చేశారు. సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి నాయకులు పోతరాజు నగేష్, దూది శ్రీనివాసరెడ్డి, మరాటి మల్లిక్ తదితరులు స్వామి వారిని దర్శించు కున్నారు. అనంతరం ఆలయ కమిటీ, జువ్వాడి రాజు ఆధ్వర్యంలో భక్తు లకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# నాయకుడిగా కాకుండా సేవకుడిగా పనిచేస్తా

## -వార్డును అభివృద్ధి చేసి ప్రథమ స్థానంలో నిలుపుతా

## -6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి చీటీ లక్ష్మీనారాయణ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 6వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి చీటీ లక్ష్మీనారాయణ తన అనుచరులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఆదివారం రోజున వార్డులోని ప్రతి వీధిని సందర్శిస్తూ, స్థానిక సమస్యలపై ఓటర్లతో నేరుగా చర్చిస్తున్నారు. వార్డులో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేస్తానని, పెండింగ్‌లో ఉన్న సిసి రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేస్తానని ముఖ్యంగా వర్షాకాలంలో గోవిందుపల్లె నుండి వెంకటాద్రి నగర్ కు వెళ్లే వంతెన రహదారికి శాశ్వత పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ చేరేలా కృషి చేస్తానని, నిరంతర తాగునీటి సరఫరా, వీధి దీపాల సమస్యను పరిష్కరించడమే తన ప్రాధాన్యత అని ఆయన పేర్కొన్నారు. నిత్యం వార్డు ప్రజలకు అందు బాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. వార్డులో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందజేస్తానని హామీ ఇచ్చారు . వార్డు ప్రజలు ఏసీ గుర్తుపై ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా స్థానిక మహిళలు ఆయనకు మంగళహారతులతో స్వాగతం పలికారు. వార్డు అభివృద్ధి కోసం తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.




# బిజెపిలో అంచలంచెలుగా ఎదుగుతున్న సిరికొండ శ్రీనివాస్

## -నాడు సాధారణ కార్యకర్తగా...

## నేడు వేములవాడ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జిగా

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి ప్రభాతవార్త భారతీయ జనతా పార్టీలో సిరికొండ శ్రీనివాస్ అంచలంచెలుగా ఎదుగుతున్నారు, చందుర్తి మండల కేంద్రానికి చెందిన సిరికొండ శ్రీనివాస్ బిజెపి పార్టీలో సామాన్య కార్యకర్తగా చేరి నేడు వేములవాడ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు, సిరికొండ శ్రీనివాస్ 20 సంవత్సరాలుగా భారతీయ పార్టీకి సేవలందిస్తున్నారు, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, వేములవాడ నియోజకవర్గ బాధ్యులు చే న్నమనేని వికాసరావుకు నమ్మిన బంటుగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నాడు, సిరికొండ శ్రీనివాస్ ప్రేమలత దంపతులు 2019 నుండి 2024 వరకు చందుర్తి గ్రామ సర్పంచ్ గా పనిచేశారు, సర్పంచ్ గా పనిచేసిన కాలంలో మంత్రి బండి సంజయ్ సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేశారు, గత ఐదు సంవత్సరాలుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా కూడా పనిచేశారు, ప్రస్తుతం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న నేపథ్యంలో శ్రీనివాస్ పార్టీకి చేసిన సేవలను గుర్తిస్తూ వేములవాడ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జిగా పార్టీ నియమించింది, శ్రీనివాస్ అభ్యర్థుల ఎంపిక తో పాటు పార్టీ ప్రచార పర్వంలో ముందుంటూ దూసుకెళ్తున్నారు, చందుర్తి మండలం నుండి సిరికొండ శ్రీనివాస్ బీజేపీ పార్టీలో అంచలంచెలుగా ఎదుగుతున్నారు, ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో సిరికొండ శ్రీనివాస్ చందుర్తి గ్రామ సర్పంచ్ గా పోటీ చేసి కేవలం 20 ఓట్ల తేడాతో ఓటమి చెందారు, దీంతో అధిష్టానం శ్రీనివాస్ కు పార్టీ పరంగా మరిన్ని బాధ్యతలు అప్పగించి రానున్న జెడ్పిటిసి ఎన్నికల్లో చందుర్తి నుండి జెడ్పిటిసిగా బరిలో నిలిపేందుకు ప్రయత్నిస్తుందని చందర్తి మండల కేంద్రంలో చర్చ జరుగుతుంది.

# మల్యాలలో అధిక ధరలకు యూరియా బస్తాల విక్రయం

## -నిలదీసిన మాజీ ఎంపిటిసి రమేష్ రావు

చందుర్తి ప్రభాత వార్త:

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ఓ ఫర్టిలైజర్ యజమాని అధిక ధరలకు యూరియా బస్తాలను విక్రయిస్తుండగా లింగంపేట మాజీ ఎంపీటీసీ పేగ్గర్ల రమేష్ రావు నిలదీశారు, మల్యాల గ్రామంలో లింగాల మల్లేశం అనే ఫర్టిలైజర్ యజమాని 350 రూపాయలకు యూరియా బస్తాను విక్రయిస్తుండగా లింగంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, రైతు పెగ్గర్ల రమేష్ రావు నిలదీశారు, రమేష్ రావు యాప్ లో యూరియా బస్తాలను బుక్ చేసుకోగా ఒక్కొక్క బస్తాకు 266 రూపాయలు చెల్లించాలని మెసేజ్ రాగా ఫర్టిలైజర్ యజమాని మల్లేశం మూడు బస్తాలకు గాను 1050 రూపాయలు తీసుకోవడంతో రైతు రమేష్ రావు నిలదీశారు, మల్యాల గ్రామంలో ఫర్టిలైజర్ యజమానులు తమకు నచ్చిన విధంగా రేట్లతో క్రిమిసంహారక మందులు, ఎరువుల బస్తాలు విక్రయిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు, అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్న సంబంధిత డీలర్ల పై వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# చిగురుమామిడి మండలంనకు పెద్దపులి భయం ?

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**చిగురుమామిడి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు పెద్దపులి సంచరింపుపై స్పష్టమైన ఆనవాళ్లు కనిపించిన విషయం పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తం గా ఉండాలని చిగురుమామిడి మండల ఉన్నత అధికారులు సోషల్ మీడియా ద్వారా హెచ్చరికలు జారీచేస్తున్నారు. పెద్దపులి సిద్దిపేట నుండి జనగాం వైపు వెళ్లి మళ్లీ అదే దారి వెంట వెనుతిరిగినది అని, ఆదివారం రోజు వరకు కోహెడ పరిసర ప్రాంతం లో సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు సైతం గుర్తించి ప్రజలు అలర్ట్ గా ఉండాలని కోరుతున్నారు. పులి సంచరింపు పై అన్ని గ్రామాల ప్రజలు రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ వారు తెలియజేసిన సూచనలను తప్పకుండా పాటించి సురక్షితంగా ఉండాలని కోరనైనది. ఒకవేళ మీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్న ఆనవాళ్లు అగుపించిన లేదా మీ పశువులను గాయపరిచి చంపినచో వెంటనే అటవీ శాఖ వారికి సమాచారం సెల్ నెంబర్ ద్వారా 92477 40525 కు అందించగలరని చిగురుమామిడి మండల తహసీల్దార్ రమేష్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పృథ్వీధర్ గౌడ్, ఎంపీడీఓ టి విజయ్ కుమార్, ఎంపీవో ఎండీ ఖాజా మొయినుద్దీన్ గార్లు కోరుతున్నారు.

# కంఫర్ట్ స్కూల్ విద్యార్థుల విహార యాత్ర

రామగిరి ప్రభాతవార్త:

కమాన్ పూర్ మండల కేంద్రంలోని కంఫర్ట్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు వైజ్ఞానిక జ్ఞానాన్ని పెంపొందించడానికి విహారయాత్ర లో భాగంగా కాకతీయులు పరిపాలించిన ఓరుగల్లు నేటి వరంగల్ పట్టణాన్ని ఆదివారం సందర్శించడం జరిగింది. విహారయాత్ర లో భాగంగా కాకతీయ రాజైన ప్రతాపరుద్రుడు నిర్మించిన వెయ్యి స్తంభాల దేవాలయాన్ని, చాళుక్యులు నిర్మించిన శక్తి పీఠం భద్రకాళి దేవాలయాన్ని ,గణపతి దేవుడు, ప్రతాపరుద్రుడు, రాణి రుద్రమ దేవి నిర్మించిన అద్భుత శిల సంపదతో నిర్మించిన వరంగల్ కోటను , జూలాజికల్ పార్క్, క్రొత్త హంగులతో నిర్మించిన సుందరమైన మినీ ట్యాంక్ బండ్ ని సందర్శించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లలకు గత చరిత్ర , రాజుల పాలన, యుద్ధాలు, అద్భుత దేవాలయ నిర్మాణాలు, గురించి వివరించడం జరిగింది.



పిల్లలు ఎంతో ఉత్సాహంతో అన్ని విషయాలను తీసుకోవడం జరిగింది. ఈ విహార యాత్రలో పాఠశాల ప్రిన్సిపాల్ వినయ్ కుమార్, సౌమ్య ఉపాధ్యాయులు లైశెట్టి కుమార్, శిరీష, చంద్రలేఖ, షరణ్యలు పాల్గొన్నారు.

## 11వ వార్డు గెలుపు బాటలో ఓడ్నాల

### -కాంగ్రెస్ అభ్యర్థి వెంటే వార్డు ప్రజలు

మంథని ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మంథని పట్టణంలోని 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఓడ్నాల శ్రీనివాస్ గెలుపు బాటలో ఉన్నారు. ఆయన ప్రత్యర్థి అభ్యర్థుల కన్నా ప్రచారం లో ముందున్నారు. అయన కు వార్డు ప్రజలు ప్రచారం లో ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. 11వార్డు ప్రధానంగా వ్యాపార కూడలి కావడంతో ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ ను గెలిపించుకుంటే నే వార్డు అన్ని విధాలుగా అభివృద్ధి సాధిస్తుందని ఈ ప్రాంత ప్రజలు నమ్ముతున్నారు. వార్డు పరిధిలోని అన్ని వర్గాల వారు శ్రీనివాస్ వెంట నడుస్తూ ప్రచారంలో ముందున్నారు. వార్డు పరిధిలోని అన్ని వర్గాల వారితో కుటుంబ సభ్యుడిగా ఉంటున్న శ్రీనివాస్ గెలుపు కోసం ఎవరికి వారే స్వచ్ఛందంగా ప్రచారాన్ని నిర్వహించటం విశేషం. మంథని సర్పంచ్ గా అనేక అభివృద్ధి పనులు చేపట్టిన శ్రీనివాస్ నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కారం కోసం పాటు పడుతున్నారు. మంత్రి శ్రీధర్ బాబుకు సన్నిహితులుగా పేరు ఉన్న శ్రీనివాస్ ను గెలిపించుకుంటే వార్డు పరిధిలో అనేక అభివృద్ధి పనులు జరుగుతాయని భావిస్తున్నారు. దీనిలో భాగంగా అదివారం 11వ వార్డు పరిధిలోని గాంధీ



చౌక్ మార్కెట్ ఏరియా, మసీదు వాడ, సత్యసాయి నగర్ తో పాటు వార్డు పరిధిలోని పలు వీధుల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ప్రత్యర్థి అభ్యర్థుల కన్నా ప్రచారంలో ముందున్న ఓడ్నాల శ్రీనివాస్ గెలుపు ఇక్కడ సునాయాసంగా మారింది. ఈ సందర్భంగా ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో 11వ వార్డును అత్యంత సుందరంగా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తానని వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో 11వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాలను సుందరంగా తీర్చి దిద్దడానికి ప్రణాళికలను తయారు చేసినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి తనను గెలిపించాలని ఆయన కోరారు. ప్రచారంలో ఆయన వెంట వార్డు పరిధిలోని అన్ని సామాజిక వర్గాల వారు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంథని వార్త



## కాంట్రాక్టు కార్మికులసమస్యను పరిష్కరించాలని సింగరేణి డైరెక్టర్స్ వినతి

రామగిరి ప్రభాతవార్త:



సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలనీ కోరుతూ కొత్తగూడెం లో సింగరేణి డైరెక్టర్స్ కు ఆదివారం కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ.ఎఫ్. టి.యూ. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న వినతిపత్రం అందజేశారు. రామగుండం ఆర్జీ3 లో కాంట్రాక్ట్ ఆఫీస్ బాయ్స్ టెండర్ లు ఏడుగురు కార్మికులను కుదించడాన్ని మానుకోవాలనీ, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ టెండర్ లో కార్మికులను తగ్గించడాన్నీ మానుకోని యధావిధిగా పాత పద్ధతిలో టెండర్ లను కొనసాగించాలని, అర్జీ 3 సెక్యూరిటీ కార్మికులకు ఖాకీ యూనిఫాం ఇవ్వాలని డైరెక్టర్ ఎల్.వి. సూర్యనారాయణ కి విజ్ఞప్తి చేశారు .అదేవిధంగా నర్సరీ టెండర్ లలో సి.ఎం.పి.ఎఫ్, కనీస వేతనాలు, బోనస్, వైద్యం చట్ట బద్ద హక్కులు అమలు అయ్యే విధంగా టెండర్ లు పిలవాలని డైరెక్టర్ పి.పి. కొప్పుల వెంకటేశ్వర్లు దృష్టి కి తీసుకెళ్లడం అయ్యింది. భూపాలపల్లి సులబ్ కార్మికులకు, అర్జీ 3 లోని ఓసిపి 2 లో సి గ్రూపు కాంట్రాక్ట్ కార్మికులకు రావాల్సిన లాభాల వాట 5500/ రూపాయలు వెంటనే చెల్లించాలని సింగరేణి వ్యాప్తం గా 213 మంది ఉన్నటువంటి సులబ్ కార్మికులకు రావాల్సిన వి.డి. ఏ ఏరియాసు చెల్లించాలని జి.ఎం. సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు దృష్టి కి తీసుకెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు ఎన్.సంజీవ్, కార్మికులు రాకేష్, సంఘర్ష్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధి ప్రథమ లక్ష్యంగా పనిచేస్తా..

### -వార్డు ప్రజలకు ప్రతిరోజు అందుబాటులో ఉంటా

### -43వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి సమిండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జగిత్యాల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలోభాగంగా 43వ వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటానని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తా నని 43వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సమిండ్ల వాణి శ్రీనివాస్ పేర్కొన్నారు. 43వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని, మరోసారి తనకు అవకాశం కల్పించి ఆశీర్వదించాలని కాంగ్రెస్ అభ్యర్థి సమిండ్ల వాణి శ్రీనివాస్ ప్రజలను కోరారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బీట్ రోడ్ నుండి ర్యాలీ నిర్వహించిఇంటింటికీ తిరుగుతూ, గతంలో తాను చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులో ఇప్పటికేప్రధాన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను ఆధునీకరించామని, ప్రతి ఇంటికీ నల్లాకనెక్షన్లు అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సహకారంతో ప్రత్యేక నిధులు కేటాయించి వార్డు అభివృద్ధి కి కృషి చేస్తా అని తెలిపారు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మిళ్లు మంజూరు చేయించడంతో పాటు, ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతిసంక్షేమ పథకం నేరుగా ప్రజలకు అందేలా బాధ్యత తీసుకుంటానని హామీఇచ్చారు. ఓటర్లు చేతి గుర్తుపై ఓటు వేసి, తనను భారీ మెజార్టీతో మరో సారి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో వార్డుప్రముఖులు, మహిళలు మద్దతుదారులు యువకులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధి ప్రజల సంక్షేమమే ధ్యేయం

### -24వ వార్డు బీజేపీ అభ్యర్థి అనుమల్ల రాధ కృష్ణహరి

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:


జగిత్యాల మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 24వ వార్డు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అనుమల్ల రాధ కృష్ణ హరి ఆదివారం తన వార్డులో సుడిగాలి పర్యటన చేపట్టారు. వార్డు అభివృద్ధి ధ్యేయంగా, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు.ఆదివారం సెలవు దినం కావడంతో వార్డులోని ప్రతి వీధిలో పర్యటిస్తూ అబాలవృద్ధులను పలకరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.వార్డులో ఉన్న డ్రైనేజీ సమస్యలు, మంచినీటి సరఫరా రోడ్ల మరమ్మతులపై దృష్టి సారిస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు.బీజేపీ పార్టీ గుర్తు అయిన కమలం పువ్వుపై ఓటు వేసి, మళ్ళీ ఆదరించి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన వార్డు ప్రజలను కోరారు"వార్డు ప్రజల కష్టసుఖాల్లో తోడుంటూ,24వ వార్డును ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దుతానని కమలం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అనుమల్ల రాధ కృష్ణహరి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. వాడు ప్రజలకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను అందజేస్తానని పేర్కొన్నారు ప్రచారంలో పాల్గొన్న కార్యకర్తలు, నాయకులు బీజేపీకి అనుకూలంగా నినాదాలు చేస్తూ వార్డులో సందడి చేశారు. స్థానిక ప్రజల నుండి రాధాకృష్ణ హరికి ఘనస్వాగతం లభించింది.





## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

రామగిరి ప్రభాత వార్త:




కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో 2002-03 విద్యా సంవత్సరంలో పదోవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆదివారం స్థానిక కేఎన్ ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా అలనాడు విద్యా బోధన చేసిన గురువులకు శాలు వాలు కప్పి ఘనంగా సత్కరించారు. అప్పటి రోజులను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ వారి యోగ క్షేమాలను తెలుసుకున్నారు. అలాగే ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థులంతా కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గురువులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంఎస్ రెడ్డి

మంథని ప్రభాతవార్త:

మంథని రెడ్డి సంఘం గౌరవ అధ్యక్షుడు సీనియర్ బిఆర్ఎస్ నాయకులు మందల సత్యనారాయణ రెడ్డి (ఏంఎస్ రెడ్డి ) ఆదివారం మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి శ్రీధర్ బాబు నివాసంలో అయన కాంగ్రెస్ పార్టీ కండువా కప్పు కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఏంఎస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరటంతో పార్టీ కి మరింత బలం చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# వీధి కుక్కల్లో వింత వ్యాధి

**-పశువులు, పెంపుడు జంతువులకు సోకే ప్రమాదం**

**- ప్రజారోగ్యంపై ఆందోళన**

గొల్లపల్లి, ప్రభాతవార్త :





గ్రామాలు మరియు పట్టణాల్లో వీధి కుక్కలు వైరస్ మరియు చర్మ సంబంధిత వ్యాధులు (గజ్జి / స్కేబీస్) బారిన పడి తీవ్రంగా బాధపడుతున్న పరిస్థితి నెలకొంది. అనేక ప్రాంతాల్లో కుక్కల శరీరంపై గజ్జి లక్షణాలు, వెంట్రుకలు పూర్తిగా రాలిపోవడం, చర్మంపై పుండ్లు ఏర్పడటం స్పష్టంగా కనిపిస్తు న్నాయి. ఈ వ్యాధి ప్రభావం కేవలం వీధి కుక్కలకే పరిమితం కాకుండా, ఇతర జంతువులకు కూడా సోకే ప్రమాదం ఉందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. .గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా పశువులు, పెంపుడు జంతువులకు వ్యాధి వ్యాప్తి చెందే అవకాశం ఉండటంతో ప్రజారోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వీధి కుక్కల ఆరోగ్య సంరక్షణపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, అనారోగ్యంతో ఉన్న కుక్కలను వెంటనే రెస్క్యూ చేసి పట్టుకొని చికిత్స అందించాల్సిన అవసరం ఉందని అదే సమయంలో ప్రజారోగ్య పరిరక్షణ తో పాటు జంతు సంక్షేమం దృష్ట్యా సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకొని వీధి కుక్కల ఆరోగ్యంపై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ఆలస్యం జరిగితే వ్యాధి మరింత విస్తరించే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. జంతు ప్రేమికులు, ప్రభుత్వం చొరవ తీసుకొని వీధి కుక్కల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకొని జంతు సంరక్షణ కేంద్రాలకు తరలించి వాటి ఆరోగ్యం సంరక్షణకు టీకాలు వేయించాలని ప్రజలు కోరుతున్నారు.



వీధి కుక్కల్లో వ్యాధి ఎలా సంక్రమిస్తుందో పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి వాటి ఆరోగ్య సంరక్షణకు దీర్ఘకాలిక పరిష్కారం రూపొం దించాలి అలాగే వాటి సంతతి పెరగకుండా ఉండేందుకు జంతు సంరక్షణ కేంద్రాలకు తర లించి సంతాన నియంత్రణ స్టెరిలైజేషన్ కార్యక్రమాలను చేపట్టాలి. వ్యాధుల వ్యాప్తి, సంతాన వృద్ధి అరికట్టటం తో పాటు ప్రజారోగ్యాన్ని కాపాడాలి

**-చెవుల రవీందర్ మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు,**

**-బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు గొల్లపల్లి**

## ఎన్నికల్లో నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటాం

**-జగిత్యాల డీఎస్పీ రఘు చందర్**

ధర్మపురి, ప్రభాతవార్త:







మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలని, ఎన్నికల్లో ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని జగిత్యాల డీ ఎస్పీ రఘు చందర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ సహకరించాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ రఘు చందర్, స్థానిక సీఐ రాం నర్సింహారెడ్డి ల ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలో ఆదివారం సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఇలాంటి గొడవలకు అవకాశం ఇవ్వకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు మహేష్, సతీష్, కృష్ణ సాగర్ రెడ్డి, కిరణ్ కుమార్, ఉదయ్ కుమార్ సుమారు 100 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏలేటి వారసుల ఆధ్వర్యంలో ఏలేటి రాజా రామ్‌రెడ్డి విగ్రహ ఆవిష్కరణ

**-విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

వెల్గటూర్, ఎండపల్లి ఫిబ్రవరి 08 : ( ప్రభాతవార్త ):





జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామ వ్యవస్థాపకులు గ్రామ పెద్ద రాజా రామ్ రెడ్డి రాజారాంపల్లి గ్రామం లో జన్మించారు. జననం 18581948 ఆయన జీవనశైలి రాజారాంపల్లి లో నాలుగు ఇండ్లు 10 పూరి గుడిసెలతో ప్రారంభ మైన రాజారాంపల్లి గ్రామం బంజరు భూములను అచ్చు కట్టి సుమారు 200 ఎకరాల భూమితో ఆ ఊరిని నిర్మించాలని మహత్తర సంకల్పం ఆయన హృదయం లో సంతరించుకుంది ఆ సంకల్పాన్ని కార్యరూపంలోకి తెచ్చేందుకు ఎన్నో కుటుంబాలకు భూదానం చేసి వారికి నివాస మరియు జీవనోపాధి కల్పించాలని ఉన్నత ఆశయంతో రాజారాంపల్లి గ్రామాన్ని స్థాపించారు. శ్రమతో సేద్య యోగ్యమైన సస్యశ్యామల భూములుగా మార్చిన కృషివలుడు ఆయన వ్యవసాయ గ్రామ జీవనానికి ప్రాణమని గ్రహించి మట్టుప్రక్కల చెరువుల రూపకల్పన లోను వాటి నిర్మాణంలోనూ కీలకపాత్ర పోషించారు. తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని గ్రామాన్ని సరిపడ నీటి వనరులను సమకూర్చారు ఏడాది పొడవునా నీరు అందుబాటులో ఉండేలా కాలువలను తవ్వించి సాగునీటి వ్యవస్థలను అభివృద్ధి చేసి వ్యవసాయాన్ని విస్తృతంగా ప్రోత్సహించారు. ఆయన చేసిన త్యాగం తరతరాలకు ఆదర్శమని రాజారాం పల్లి గ్రామం నేడు రాజారాం పట్టణం గా మారడానికి కారణం ఏలేటి రాజారాం రెడ్డి అని చెప్పక తప్పదు ఎలేటి వారసుల ఆధ్వర్యం లో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గార్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాజారాంపల్లి గ్రామానికి గాని ఎలేటి వారసులు గానీ ఎలాంటి అవసరం ఉన్న అభివృద్ధి పరంగా గాని రాష్ట్ర ప్రభుత్వం తరపున కానీ నా మంత్రిగా నేను ఎలాంటి పని అయినా చేయడానికి నేను ఉంటానని ఆయన వివరించారు గ్రామ సర్పంచ్ సంఘ రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం. ఈ సందర్భంగా వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపికజితేందర్ రెడ్డి, మద్దుల గోపాల్ రెడ్డి, సర్పంచులు జీరెడ్డి మహేందర్ రెడ్డి, గొల్లపెల్లి మల్లేశం గౌడ్, బాల్సాని శారదమల్లేశం గౌడ్, కందికట్ల అమృతరాజేష్, కోడి పెల్లి కొమరమ్మశ్రీనివాస్, ఆవుల మమత తిరుపతి, పడిదం లావణ్యమొగిలి, వీరందరికీ ఇలాంటి వారసులు శాలువాలతో ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమం లో ఏలేటి వారసులు ఏలేటి కేశవరెడ్డి, రామ్ దేవ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మనోహర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, శైలేందర్ రెడ్డి, విజయ మోహన్ రెడ్డి, చంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, వీరితో పాటు చింతల మహేశ్వర్ రెడ్డి, అంజిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, లింగారెడ్డి, ఉప సర్పంచు, వార్డు సభ్యులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## అగ్గిమల్లలో శివాజీ విగ్రహ నిర్మాణ కమిటీ ఏర్పాటు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలోని అగ్గిమల్ల గ్రామంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మాణం చేపట్టేందుకు గ్రామస్తుల సమక్షంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా పాల సాగర్, ప్రధాన కార్యదర్శిగా మారం హరీష్, ఉపాధ్యక్షులుగా సట్టనందయ్య, కోశాధికారిగా బండి రవి, సలహాదారుడిగా కొక్కు సురేష్, సంయుక్త కార్యదర్శిగా కత్తి మహేష్, సహాయక కార్యదర్శిగా బండి మల్లేష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంకణాల వసంత లక్ష్మణ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, వివిధ కుల సంఘాల పెద్దలు, యువజన సంఘ సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసిన ఉద్యోగులు

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రంలో పట్టణానికి చెందిన 66 మంది ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వివిధ పట్టణాల్లో ఎన్నికల విధులు నిర్వహించాల్సిన ఉద్యోగులకు ముందుగానే పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఉదయం 10 గం.నుండి సాయంత్రం 5 గం.వరకు పోలింగ్ నిర్వహించగా 66 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా ఎన్నికల సహాయ అధికారైన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికలకు సంబంధించిన సౌకర్యాలను కల్పించారు. పోలింగ్ సమయంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజ గౌడ్, ఆర్డీఓ మధుసూదన్ లు సందర్శించారు. ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారి భోగ శివప్రసాద్, ఏపీవోలు శ్రీనివాస్, రవి, సిబ్బంది పాల్గొన్నారు.

## గంగ పుత్రులను ప్రభుత్వం ఆదుకోవాలి

**నూతన కమిటీ ఎన్నిక**

ప్రభాతవార్త కోనరావుపేట:



గంగ పుత్రులను ప్రభుత్వం ఆదుకోవాలని బి ఆర్ఎస్ మండల నాయకులు వార్డు సభ్యులు ముదారి శ్రీనివాస్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలో గంగపుత్ర సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగాకోనరావుపేట గంగపుత్ర సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు కూర బాబు ఉపాధ్యక్షులు మురారి నర్సయ్య కార్యదర్శి కొమ్ముకాశీరాజు ముఖ్య సలహాదారులు కూర లక్ష్మణ్ కూర జలంధర్ కూరరాజు కూర పోచయ్య మంగళపల్లి పోచయ్య లను ఏకగ్రీవంగాఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వంగంగపుత్రులకు ప్రత్యేక నిధులు కేటాయించి గంగపుత్రుల అభివృద్ధికి తోడ్పడాలని సబ్సిడీ ద్వారా ద్విచక్ర వాహనాలు సొసైటీకి ప్రత్యేక నిధులు ఇచ్చి గంగపుత్ర సంఘాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో కూర పోచయ్య మంగలి పెల్లి పోచయ్య కూర లక్ష్మణ్ కూర బాలయ్య తదితరులు పాల్గొన్నారు




# పెద్దపల్లిలో హోరెత్తిన కాంగ్రెస్ ప్రచారం

- అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించండి
- సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లికి మరో వంద కోట్లు తీసుకువస్తా..
- ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతుండటంతో పెద్దపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార పర్వం ఉధృతమైంది. ఇందులో భాగంగా ఆదివారం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు వార్డు వార్డునా సుడిగాలి పర్యటన చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. పెద్దపల్లిలోని 3, 5, 11, 19, 20, 22, 25, 26, 30 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థుల పక్షాన ఆయన ఇంటింటికీ తిరుగుతూ గడప గడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే బాధ్యతను ఓటర్లు తీసుకుంటే, పట్టణాన్ని సకల సౌకర్యాలతో అభివృద్ధి చేసే పూర్తి బాధ్యతను తాను భుజాన వేసుకుంటానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో వైద్యం, బస్సు డిపో, బైపాస్ రోడ్డు మరియు సన్న బియ్యం వంటి పథకాలు కాంగ్రెస్ పార్టీ విజయానికి బాటలు వేస్తాయని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో పెద్దపల్లి నియోజకవర్గానికి అత్యధిక నిధులు కేటాయింపు చేసుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన స్పష్టం చేశారు. గత బీఆరఎస్ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, ఇప్పుడు ఎన్నికల కోసం వచ్చే విపక్షాల మాయమాటలను నమ్మవద్దని ఆయన కోరారు. ఫిబ్రవరి 11న జరిగే పోలింగ్‌లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి పట్టణ వికాసానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ భారీ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థులకు మద్దతుగా నినాదాలు చేస్తూ ప్రచార వాతావరణాన్ని హోరెత్తించారు.

# వార్డు అభివృద్ధికి అంకితమవుతా

- పజాసేవ లక్ష్యంగా పనిచేస్తా
- 8 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కైరా అజయ్ గౌడ్

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:





జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కైరా అజయ్ గౌడ్ ఆదివారం వార్డులో విస్తృత స్థాయిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించి, తనను కౌన్సిలర్‌గా భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా అజయ్ గౌడ్ వార్డు ప్రజలకు పలు కీలక హామీలు ఇచ్చారు వార్డులోని ప్రతి ప్రధాన కూడలిలో భద్రతాపరంగా అధునాతన సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తానని, తద్వారా దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున, తనను గెలిపిస్తే వార్డులోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందేలా చూస్తానని పేర్కొన్నారు. వార్డులో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను ప్రక్షాళన చేస్తానని, కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టి వార్డును మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. వృద్ధులకు, వితంతువులకు రావాల్సినపింఛన్లు ఎటువంటి ఇబ్బంది లేకుండా నేరుగా అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డు ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ సాగిన ఈ ప్రచారంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ మున్సిపాలిటీ ఎన్నికలో చేయి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు.

# అందరికి అందుబాటులో ఉండి పని చేస్తా

- వార్డు అభివృద్ధి ప్రథమ లక్ష్యం
- 9వ వార్డు వారణాసి మల్లవ్వ తిరుమలయ్య

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ మున్సిపల్ ఎన్నికల వేళ, 9వ వార్డు స్వతంత్ర అభ్యర్థి వారణాసి మల్లవ్వ తిరుమలయ్య తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఆదివారం వార్డులో విస్తృతంగా పర్యటించిన ఆమె, ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను వ్యక్తిగతంగా కలిసి మద్దతు కోరారు. తన ఎన్నికల గుర్తు అయి!!న ఆపిల్ గుర్తును ఓటర్లకు పరిచయం చేస్తూ, ఈ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. వార్డులోని సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, స్థానిక సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. వార్డులో దశాబ్దాలుగా నెలకొన్నడ్రైనేజీ సమస్యలు, మంచినీటి సరఫరాలో అంతరాయం, అధ్వానంగా ఉన్నరోడ్ల దుస్థితిని రూపుమాపుతానని ఓటర్లకు హామీ ఇచ్చారు. స్వతంత్ర అభ్యర్థిగా గెలిస్తే ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా, వార్డు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. మల్లవ్వ తిరుమలయ్య ప్రచారానికి వార్డులో విశేష స్పందన లభిస్తోంది. ముఖ్యంగా మహిళా ఓటర్లు ఆమెకు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతూ, మంగళ హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. సామాన్యుల పక్షాన నిలబడే అభ్యర్థిని గెలిపించుకుంటామని పలువురు మహిళలు ఈ సందర్భంగా ఆకాంక్షి ంచారు. ఈ ఎన్నికల ప్రచారంలో మల్లవ్వ తిరుమలయ్య మద్దతుదారులు, వార్డు యువత మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దపల్లి జనపథంలో సింహం గర్జన

-కాంగ్రెస్ నమ్మకద్రోహంపై కొలిపాక శ్రీనివాస్ సమరశంఖం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా, ప్రజలకు ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని 15వ డివిజన్ ఏఐఎఫ్‌బి వార్డు కౌన్సెలర్, చైర్మన్ అభ్యర్థి కొలిపాక శ్రీనివాస్ (సింహం గుర్తు) తీవ్రస్థాయిలో విమర్శించారు. పెద్దపల్లిలోని శాంతినగర్‌లో ఆదివారం ఆయన ముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, రైతుబంధు కింద 15 వేల రూపాయలు ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్, నేడు ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తోందని నిలదీశారు. పట్టణ అభివృద్ధి కోసం తనకున్న విజన్‌ను వివరిస్తూ, తాను గెలిచిన వెంటనే ఇల్లు లేని నిరుపేదలకు 75 గజాల స్థలంతో పాటు 6 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే సంక్షేమ పథకాల్లో భాగంగా ఆడపిల్ల పుడితే 10 వేల రూపాయలు, అబ్బాయి పుడితే 5 వేల రూపాయలు అందజేస్తామని, ప్రతి ఇంటికి రైస్ కుక్కర్లు పంపిణీ చేస్తామని ప్రకటించారు. పట్టణంలోని ప్రతి కాలనీలో మంచినీటి సమస్యను పరిష్కరిస్తామని, అవసరమైన చోట కొత్త బోర్లు వేయిస్తానని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో 2, 3, 21 వార్డుల అభ్యర్థులుగా పోటీ చేస్తున్న కోయ పూజారి రవీందర్, బండారి సుమన్, కుక్క మల్లేష్‌లను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బండారి శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని ప్రచారం నిర్వహించారు.

# ప్రజలకు సేవ చేసేందుకు అవకాశం కల్పించాలి

- ప్రచారంలో దూసుకుపోతున్న 9వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిని దొంతినేని కళ్యాణి అశోక్ రావు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:



ప్రజలకు సేవ చేసేందుకు అవకాశం కల్పించాలని బి ఆర్ఎస్ అభ్యర్థి ని దొంతినేని కళ్యాణి అశోక్ రావు కోరారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో బి ఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో దిగిన కళ్యాణి అశోక్ రావు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆదివారం వార్డు పరిధిలోని ఇంటింటికి తిరుగుతూ ఓట్లను వేయాలని అభ్యర్థించారు. గత పది సంవత్సరాలుగా బి ఆర్ఎస్ ఆధ్వర్యంలో కేటీఆర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. 9వ వార్డు అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తనను గెలిపిస్తే వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని తెలిపారు. మీ ఇంటి బిడ్డగా వార్డు సమస్యలు తెలిసిన వ్యక్తిగా కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## సింగరేణి కార్మికులకు అన్యాయం జరగదు

మెడికల్ బోర్డు కొనసాగుతుంది

సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ

సొంత ఇంటి పథకాన్ని త్వరలోనే అమలు చేస్తామని హామీ

మంత్రి శ్రీధర్ బాబు,ముఖ్యమంత్రి హామీలతో కార్మికుల్లో హర్షం



**గోదావరిఖని, ప్రభాతవార్త:**సింగరేణి కార్మికులకు నష్టం కలిగించే ఏ నిర్ణయమూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. సింగరేణి కార్మికుల హక్కులు, భద్రత, భవిష్యత్తే ప్రజా ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యమని తెలిపారు. మెడికల్ బోర్డు అంశంపై కావాలనే విష్రప్రచారం చేస్తున్నవారికి హెచ్చరికగా మాట్లాడుతూ.. కార్మికుల్లో అపోహలు సృష్టించే ప్రయత్నాలను ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదన్నారు.పుర ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం భూపాలపల్లి జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి సింగరేణి కార్మికులను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికులు పోషించిన పాత్ర చారిత్రాత్మకమని గుర్తు చేశారు. "సింగరేణి కార్మికుల కష్టం, చెమట ద్వారానే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అలాంటి కార్మికులకు అన్యాయం చేసే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు" అని స్పష్టం చేశారు.మెడికల్ బోర్డు రద్దు చేశారన్న ప్రచారాన్ని సీఎం పూర్తిగా ఖండించారు. "మెడికల్ బోర్డును ఆపేస్తున్నామన్నది అసత్యం. కార్మికుల ఆరోగ్య భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. మెడికల్ బోర్డు కొనసాగుతుంది. అవసరమైతే మరింత పటిష్టం చేస్తాం" అని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ అంశంపై విష్రప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వైభవంగా శ్రీ ముక్తేశ్వరస్వామి కళ్యాణ వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలం లోని లక్ష్మీపూర్ గ్రామంలో శ్రీ ముక్తేశ్వరస్వామి దేవాలయంలో స్వామి వారి కళ్యాణ వేడుకలు బ్రహ్మశ్రీ తిప్పర్తి సత్య చార్యులు అర్చకత్వంలో భక్త శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు వేద మంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా కొనసాగాయి.కళ్యాణ మహోత్సవానికి గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసం రాజశేఖర్, ఉపసర్పంచ్ సంగే రజిత, ఆలయ కమిటీ చైర్మన్ దావు తిరుపతి, రాజేష్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## భార్యతో గొడవలు,మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

నర్సింగాపూర్ కెనాల్‌లో మృతదేహం లభ్యం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

కుటుంబ కలహాలు,మద్యపాన వ్యసనం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయి.గత రెండు రోజులుగా కనిపించకుండా పోయిన ఓ వ్యక్తి, ఆదివారం ఉదయం కెనాల్‌లో శవమై తేలాడు. వివరాలు ఇలా ఉన్నాయి టి.ఆర్. నగర్ గ్రామానికి చెందినషేక్ నయీమ్ 43, తండ్రి సలీం, గత కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలోనే భార్యతో తరచూ గొడవలు జరుగుతుండేవి. మనస్పర్థల కారణంగా గత ఐదు నెలలుగా నయీమ్ తన భార్యకు దూరంగా ఉంటూ,తల్లి జరీనా బేగం వద్దే నివసిస్తున్నాడు.2026 ఫిబ్రవరి 06 న సాయంత్రం సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లిన నయీమ్ తిరిగి రాకపోవడంతో ఫిబ్రవరి 07 కుమారుడి ఆచూకీ కోసం వెతికిన తల్లి జరీనా బేగం,ఫలితం లేకపోవడంతో శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు.ఫిబ్రవరి 08 ఆదివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో నర్సింగాపూర్ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్‌లో ఒక మృతదేహం తేలుతూ ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అది నయీమ్ మృతదేహంగా గుర్తించారు.కుటుంబ సమస్యలు, మద్యానికి బానిస కావడంతో జీవితంపై విరక్తి చెంది నయీమ్ కెనాల్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.లేదా మరేదైనా ఇతర కారణాలు ఉన్నాయా అనే కోణంలో కూడా పోలీసులు విచారిస్తున్నారు.మృతుని తల్లి ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ ఎస్సై ఆర్. ఉమా సాగర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## రాష్ట్రస్థాయి కుంగ్‌ఫూ-కరాటే పోటీల్లో కేజీబీవీ బాలికల సత్తా

14 మంది బాలికలకు గోల్డ్ మెడల్స్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఆరవ రాష్ట్రస్థాయి కుంగ్‌ఫూ సెల్ఫ్ డిఫెన్స్ పోటీల్లో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ), గొల్లపల్లి మండలం, జగిత్యాల జిల్లా బాలికలు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో పాల్గొన్న 14 మంది బాలికలు గోల్డ్ మెడల్స్ సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.ఆల్ స్టైల్ కుంగ్‌ఫూ యూనిట్ ఆఫ్ తెలంగాణ మాస్టర్స్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం సోమగూడెం గ్రామంలో నిర్వహించిన ఈ రాష్ట్రస్థాయి కుంగ్‌ఫూ అండ్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో బాలికలు ఆరవ రాష్ట్రస్థాయి బాలికల విభాగంలో విజయం సాధించారు.గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థినులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మాస్టర్లు అభినందించారు. ఈ సందర్భంగా కుంగ్‌ఫూ మాస్టర్ మాటేటి తిరుపతి మాట్లాడుతూ"కుంగ్‌ఫూ, కరాటే విద్యను నేర్చుకోవడం వల్ల విద్యార్థులు శారీరకంగా మాత్రమే కాకుండా మానసికంగా కూడా బలంగా తయారవుతారు. ఆత్మస్థైర్యం, మనోధైర్యం పెరుగుతాయి. బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి" అని అన్నారు. గెలుపొందిన బాలికలను కేజీబీవీఎస్‌ఓ పద్మ అభినందించారుఈ కార్యక్రమంలో పీఈటీ మాస్టర్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణేష్ మందిర పంచవింశతితమ 25వ వార్షికోత్సవం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలో కరీంనగర్ రోడ్ గణేష్ నగర్లో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ గణేష్ మందిరము 25వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం నుండి మూడు రోజులపాటు వార్షికోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరగనున్నాయి. మొదటి రోజు స్వామివారికి ఫల పంచామృత అభిషేకము పల్లకి సేవ జరిగినది. ప్రత్యేకంగాపురాణ బ్రహ్మశ్రీ తిగుల్ల విష్ణు శర్మ గారిచే గణపతి వైభవం పై ప్రవచనము మొదటిరోజు జరిగినది తదనంతరం స్వామివారికి దుర్వార్చన పూజ తదుపరి హారతి భక్తులందరికీ స్వామివారి ప్రసాదముగా అన్నప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమాన్ని దేవస్థాన నిర్వహణ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకుని కృపకు పాత్రులు అయ్యారు.

## ఆర్మీ రాజుకు విశిష్ట పురస్కారం

చందుర్తి ప్రభాతవార్త

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఆర్మీ ఉద్యోగి డాక్టర్ పేరుక రాజు విశిష్ట పురస్కారం అందుకున్నారు. ఆదివారం హైదరాబాదులోని త్యాగరాజ గాన సభ ఆధ్వర్యంలో నిర్వహించిన మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం పురస్కారాన్ని ప్రముఖ దర్శక నిర్మాతలు,సాహిత్య ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు. దేశ రక్షణ శాఖలో ఆర్మీ విభాగంలో జూనియర్ అధికారి హోదాలో విధులు నిర్వహిస్తూనే కవి,గాయకుడు అనువాదకుడి గానే కాకుండా సామాజిక బాధ్యత,జాతీయ విలువలు పెంపొందించేలా ఆయన రచనలు ప్రసిద్ధి చెందినవి. రాజు గ్రామీణ యువతను ప్రోత్సహించాలనే లక్ష్యంతో "మై గిఫ్ట్"అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి పేద అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారు. రాజు గతంలో స్వర్ణ కంకణం,నంది అవార్డు,విశిష్ట కవి రత్న పురస్కారాలను అందుకున్నారు.రాజు తాజాగా రచించిన "సాగు"సంపుటిక వివిధ భాషల్లో త్వరలో విడుదల కానుంది. ఆర్మీ రాజు అందుకున్న పురస్కారాన్ని దేశ రక్షణలో జవానులు, రైతులకు అంకితం చేశారు, అబ్దుల్ కలాం పురస్కారన్ని అందుకున్న రాజు ను మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందించారు.



## మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కోసం సర్వం సిద్ధం చేయండి

అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల జిల్లాలో ఈనెల 11న జరిగే రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల కోసం సర్వం సిద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ అధి కారులను ఆదేశించారు. ఆదివారం ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో పోలింగ్ సామగ్రిని తనిఖీ చేశారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ మాట్లాడుతూపోలింగ్ కేంద్రాలతోపాటు రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కౌంటర్ లలో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈనెల 9 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎన్నికల అధికారులు మరియు తదితరులు ఉన్నారు.

## జిల్లా రా రైస్ మిల్ అధ్యక్షుడిగా పోచమ్మల ప్రవీణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా రా రైస్ మిల్ అధ్యక్షుని గా పోచమ్మల ప్రవీణ్ కుమార్ ఏకగ్రీవంగా నియమ్యారు.పుల్లూరినారాయదాస్ ఆశ్రమం లో జరిగిన మిల్లర్ల సమావేశం లో ఏక గ్రీవంగా తీర్మానం చేసారు ప్రధాన కార్యదర్శిగా రాచకొండ విజయ్ కోశాధికారిగా నాగేందర్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ గా ఇరుకుల్ల విక్రమ్, ఆనంతుల శ్రీధర్ జాయింట్ సెక్రటరీ గా సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి,బట్టు ప్రవీణ్, పెద్ది శ్రీరాములు, ఆనంతులశ్రీధర్,నాగమల్ల గంగాధర్, పెరుక శ్రీనివాస్, పలువురు మిల్లర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లా రా రైస్ మిల్ సంగాభివృద్ధికి సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ప్రవీణ్ ఏకగ్రీవ ఎన్నిపట్ల పలువురు అభినందనలు వ్యక్తం చేశారు.

## ఘనంగా శివయ్యకు మహా రుద్రాభిషేకం

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని అడవి ప్రాంతంలో గల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర ఆయలంలో శివ స్వాములు, భక్తులు ఆదివారం వైభవంగా మహారుద్రాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో వేదపండితులు ఉదయం నుంచి పూజలు, అభిషేకాలు లాంటి కార్యక్రమాలు జరిపించారు. ఈసందర్భంగా శివ స్వాములు మాట్లాడుతూ.. కోరిన కోర్కెలు తీర్చే శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామివారి కృపతో గ్రామస్తులు సుఖసంతోషాలతో ఉండాలనికోరుకుంటూ భక్తులతో కలిసి శివ స్వాములు రుద్రాభిషేకం చేయడం జరిగిందన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ చైర్మన్లు పల్లికొండ రెడ్డి, సామ మోహన్ రెడ్డి, నాయకులు ఇప్ప మహేష్, ఆలయ కమిటీ సభ్యులు, శివ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కేంద్రంగా కొడవటాంచ

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**లక్ష్మీ నరసింహా స్వామిని**

**దర్శించుకున్న సీఎం**

**రూ. 86 కోట్ల అభివృద్ధి**

**పనులకు ప్రారంభోత్సవం**



రేగొండ జనవరి 08 ప్రభాతవార్త :



కొడవటంచ గ్రామాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్ ప్రతిష్టాప పనులను పరిశీలించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం 12 కోట్ల 15 లక్షల నిధులతో చేపట్టిన లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పునర్ ప్రతిష్టాపన పనులను పరిశీలించారు. ఆలయ ఆవరణంలో రావి మొక్కను నాటారు. నూతనంగా నిర్మించిన వివిఐపి అతిథి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాల పునరుద్ధరణతో పాటు మోలిక వసతుల అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాలకు ఆర్థిక ప్రగతి, పర్యటక అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. ఆలయ పునర్ ప్రతిష్టాపన అనంతరం భక్తులకు మెరుగైన వసతులు కల్పించడంతోపాటు అతిథి గృహాలు అంతర్గత రహదారుల నిర్మాణం ద్వారా గ్రామ అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణం, ప్రజా సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, దేవదాయ శాఖ కమిషనర్ హరీష్, ఈవో మహేష్, ఎన్ ఎస్ ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం నాగేపెల్లి గ్రామానికి చెందిన తోట శ్రీనివాస్ దశ దినకర్మ ఆదివారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి వారి కుటుంబసభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వేర్వేరుగాహాజరైన ఈ కార్యక్రమంలో నాగ పెల్లి సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్, ఆదివారం పేట సర్పంచ్ ఇల్లందుల సంజీవ్ మృతుడు శ్రీనివాస్ దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించారు. శ్రీనివాస్ మృతి పట్ల ఆ కుటుంబానికి ప్రగడ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏల్లే.రామ్మూర్తి, మాజీ సర్పంచ్ బాబురావు, ఎరుకల శ్రీనివాస్, తోట సతీష్, పోలు సంతోష్, బర్ల శ్రీనివాస్, కొప్పుల సంతు, ఏ.సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి

నూతనకల్.ప్రభాత వార్త

గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రధాన వీధులలో గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుధ్య కార్మికులతో కలిసి డ్రైనేజీ లోని చెత్తను స్వయంగా తొలగించారు.

## వేములవాడలో పోలీసుల భారీ ఫ్లాగ్ మార్చ్

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ మున్సిపల్ పరిధిలో ఎన్నికల వాతావరణం వేడెక్కుతున్న నేపథ్యంలో, శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. స్వేచ్ఛాయుత మరియు నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణే ధ్యేయంగా వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి నేతృత్వంలో పట్టణ పరిధిలో ఆదివారం భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ, ఓటర్లలో భద్రతా భావాన్ని పెంపొందించడానికి మరియు ఎటువంటి భయాందోళనలు లేకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా భరోసా కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా నిరంతరం నిఘా కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా ఓటర్లను ప్రలోభపెట్టేందుకు అక్రమ మద్యం, డబ్బు పంపిణీ లేదా ఇతర వస్తువుల రవాణా చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని, ఇలాంటి అక్రమాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని ప్రజలను కోరారు. ఎన్నికల నిర్వహణలో అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించి, ప్రశాంత వాతావరణంలో ప్రజాస్వామ్య పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో టౌన్ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్, ఆర్.ఐ సురేష్, ఎస్.ఐలు రామ్మోహన్, రాజు, శ్రావణ్ యాదవ్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మంథని గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

**రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ధీమా**

**మంథని మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో**


**పాల్గొన్న ఐటీ మంత్రి**

**చేతి గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను భారీ**

**మెజారిటీతో గెలిపించాలని**

**పిలుపు**

కాటారం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త



మంథని మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని, ఈసారి మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మంథని పట్టణంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పలు వార్డుల్లో పర్యటించి అభ్యర్థుల గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంత్రి శ్రీధర్ బాబు 1వ వార్డు అభ్యర్థి కుర్ర లింగయ్య, 2వ వార్డు అభ్యర్థి నూకల కమల్, 9వ వార్డు అభ్యర్థి మారుపాక నిహారిక, మరియు 13వ వార్డు అభ్యర్థి ఎల్లంకి వంశీ తరపున ఆయా వార్డులలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు మంత్రికి బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులతో, కార్యకర్తలు బాణాసంచా కాల్చి ఘనంగా స్వాగతం పలికారు.

**అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం...**

ఈ సందర్భంగా జరిగిన రోడ్ షోలలో మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మంథని పట్టణ అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిచ్చామని తెలిపారు. ''మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఇప్పటికే భారీగా నిధులను కేటాయించామని, అనేక అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం" అని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మంథనిని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలంటే స్థానికంగా కాంగ్రెస్ బలం ఉండాలని, అందుకే చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని మంథని మున్సిపల్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

